ప్రజాశక్తి

ఆదివారం 30 జూన్ 2024 8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా

పరిష్కార పత్రాలు అందిస్తున్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్‌పర్సన్ అరుణ సారిక తదితరులు

లోక్ అదాలత్‌లో 1940 కేసుల పరిష్కారం

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : ఉమ్మడి కష్ణాజిల్లాలో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ ద్వారా 1940 పెండింగ్ కేసులను పరిష్కరించినట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్‌పర్సన్ అరుణ సారిక తెలిపారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ కార్యనిర్వాహక అధ్యక్షులు, జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ యు.దుర్గ ప్రసాదరావు ఆదేశాల మేరకు కష్ణాజిల్లా న్యాయ సేవాధికార సంస్థ శనివారం జిల్లా వ్యాప్తంగా

(మిగతా 2లో)

రోడ్లకు మోక్షమెప్పుడో ?

- రూ.17.29 కోట్లతో తాత్కాలిక మరమ్మతులకే మొగ్గు
- కాంట్రాక్టర్లకు బిల్లుల బకాయిలు రూ.93.04 కోట్లు
- పూర్తి స్థాయి నిర్మాణం సందేహమే

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

గత ప్రభుత్వం హయాంలో రహదారులు భవనాలశాఖ (ఆర్ అండ్ బి)కు చెందిన రహదారులు పూర్తి నిర్లక్ష్యానికి గురయ్యాయి. కృష్ణాజిల్లాలో రోడ్లు అస్తవ్యస్తంగా మారాయి. వీటిపై ప్రయాణం నరకంగా మారింది. కొత్తగా అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం రహదారులను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయకుండా తాత్కాలిక మరమ్మతులకే ఉపక్రమిస్తోంది. జిల్లాలో 147.16 కిలోమీటర్ల స్టేట్‌హైవేలు, మేజర్ డిస్ట్రిక్ట్ రోడ్లను అత్యవసరంగా మరమ్మతులు చేయాల్సి ఉందని ఆర్ అండ్ బి శాఖ గుర్తించింది. ఈ రహదారుల తాత్కాలిక మరమ్మతులకు రూ.17 కోట్లా 29 లక్షల 50 వేలతో ప్రతిపాదనలు సిద్ధం చేసింది. గతంలో చేసిన పనులకు సంబంధించి కాంట్రాక్టర్లకు రూ.93.04 కోట్ల మేర బకాయిలు పేరుకుపోయాయి. దీంతో ప్రభుత్వం తాత్కాలిక మరమ్మతులకు నిధులు విడుదల చేసినా

అధ్వానంగా ఉన్న కంకిపాడు - గుడివాడ రోడ్డు

కాంట్రాక్టర్లు పనులు చేసేందుకు ముందుకు వస్తారా అనేది సందేహంగా ఉంది. ఈ క్రమంలోనే ధ్వంసమైన ఆర్ అండ్ బి రహదారులను పూర్తి స్థాయిలో ఎప్పుడు నిర్మిస్తారో అర్థం కాని పరిస్థితి నెలకొంది.

జిల్లాలో ఆర్ అండ్ బి రహదారులు 1,500 కిలోమీటర్ల మేర ఉన్నాయి. స్టేట్‌హైవేలు 50.916 కిలో మీటర్ల మేర ధ్వంసమయ్యాయి. ఈ నేపథ్యంలో 27.66 కిలోమీటర్ల మేర అత్యవసరంగా మరమ్మతులు నిర్వహించడానికిగాను

(మిగతా 2లో)

పిఎసిఎస్‌లకు ఇన్చార్జుల నియామకం

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి : ఉమ్మడి కృష్ణా జిల్లాలోని 425 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు (పిఎసిఎస్)లకు అఫిషియల్ పర్సనల్ ఇన్చార్జులను నియమిస్తూ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లాల పునర్విభజన అనంతరం ఉన్న జిల్లాలోని 25 మండలాల్లో గల 213 పిఎసిఎస్‌లకు ఇన్చార్జులను నియమించింది. వీరు ఆరు నెలపాటు ఈ పదవిలో కొనసాగుతారు.

నేడు మేడే సాహిత్య పురస్కారాల సభ

ప్రజాశక్తి - విజయవాడ : జాషువా సాంస్కృతిక వేదిక మేడే - 2024 సాహిత్య పురస్కారాల సభ ఆదివారం విజయవాడలో జరుగుతుంది. గవర్నరుపేట రాఘవయ్యపార్క్ సమీపంలోని బాలోత్సవ భవన్ రెండో అంతస్తులో ఉదయం 10 గంటలకు ప్రారంభ సభ జరుగుతుంది. ఈ కార్యక్రమంలో కథా, కవితా, పాటల సంకలనం ఆవిష్కరణలు ఉంటాయి. అనంతరం కళింగాంధ్ర కథా జాడ పుస్తక పరిచయ సభ జరుగుతుంది. ప్రముఖ రాజకీయ విశ్లేషకులు తెలకపల్లి రవి, వొరప్రసాద్, సత్యాజీ తదితరులు పాల్గొంటారు.

మహా నగరాలతో దీటుగా
అన్ని డయాగ్నోస్టిక్ సేవలు ఇక్కడే !
టెస్ట్‌లకై నిరీక్షించే రోజులు పోయాయి... నిర్ణీత సమయంలోనే అన్నీ ఒకే చోట...

ప్రారంభకులు
శ్రీ సజ్జా కిశోర్ బాబు గారు
చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్
పవర్ మెక్ ప్రాజెక్ట్స్ లిమిటెడ్

ముఖ్య అతిథి
డా॥ రమేష్ కంచర్ల గారు
చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్
రెయిన్‌బో హాస్పిటల్స్ లిమిటెడ్

నీజెన్ డయాగ్నోస్టిక్స్ స్పెషాలిటీ ల్యాబ్స్ & జినోమిక్స్
ప్రారంభ తేది : 30 జూన్ (ఆదివారం) 2024 ఉ.గం. 7.25 ని.లకు

negen® diagnostics
Speciality Labs and Genomics
29-14-37, ప్రకాశం రోడ్, విజయవాడ - 520 002, ఆంధ్ర ప్రదేశ్.
నీజెన్... డయాగ్నోస్టిక్స్ సేవలకు ఓ కొత్త నిర్వచనం...

వివరాల కొరకు క్యూఆర్ కోడ్‌ని స్కాన్ చేయండి
Packages DOS Website Teaser
మరింత సమగ్ర సమాచారం కోసం సంప్రదించండి
080 699 77777
95 424 95 425
research media
ఆంధ్ర ప్రదేశ్ లో మొట్టమొదటి అత్యాధునిక రిఫరల్ ల్యాబ్...

పదవీ విరమణ శుభాకాంక్షలు

శ్రీ యర్రంశెట్టి శ్రీనివాసరావు
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, పంచాయతీరాజ్ డిపార్ట్‌మెంట్, మచిలీపట్నం
శ్రీమతి యర్రంశెట్టి విజయభారతి గారు
ప్రిన్సిపల్, కరస్పాండెంట్, భారతీ హిందీ మహా విద్యాలయం

గత 39 సం॥లుగా పంచాయతీరాజ్ డిపార్ట్‌మెంట్ నందు
వివిధ హోదాల్లో అంకితభావంతో పనిచేసి అధికారులు, సహోద్యోగులు
అందరి మన్ననలు పొందిన శ్రీ యర్రంశెట్టి శ్రీనివాసరావు గారు
డివిజన్ ఆఫీసు నందు ఎ.ఓ. గా 30-6-2024న పదవీ విరమణ చేయుచున్న
సందర్భంలో వారికివే మా హృదయపూర్వక శుభాకాంక్షలు.
వారి భావిజీవితం సుఖ సంతోషాలతో విలసిల్లాలని ఆకాంక్షిస్తూ...

కుమార్తెలు - అల్లుళ్ళు
ఎ.ఎన్.ఎస్. నిహారిక B.Tech
ఎ. శ్రీనివాస్ B.E. (Manager Cap Gemini)
కె.మోహన సింధు MBBS, M.D.
General Medicine ADMO Railway Hospital
కె.వి.కిరణ్‌కుమార్ Inspector Posts, Vuyyuru Sub-Divisin
మనువడు : ఎ.లక్ష్మీ నాగగిరి ఆదిత్య

ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు..
ఉపాధ్యాయ వృత్తిలో 34 సంవత్సరాలు అంకితభావంతో పనిచేసి..
ఎంతోమంది విద్యార్థుల ఉన్నతికి పాటుపడి...
ఉపాధ్యాయ వృత్తికి వన్నెతెచ్చిన...
సైన్స్ ప్రయోగాలను రాష్ట, జాతీయస్థాయిలో ప్రదర్శించి
అనేక అవార్డులు అందుకున్న శ్రీ కె.మాణిక్యాలరావు గారు
నేడు ఉద్యోగ విరమణ చేయుచున్న తరుణంలో
శుభాకాంక్షలు తెలియజేస్తూ..

శ్రీ కొంగా మాణిక్యాలరావు,
S. A. (ఫిజికల్ సైన్స్),
గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల, కృష్ణాజిల్లా,

భార్య.. U. మహేశ్వరి దేవి, S.A. (NS)

కుమారుడు - కోడలు
యశ్వంత్ - పద్మిని ప్రియ
మనుమలు : సుహాస్, అవ్యాన్

కుమార్తె - అల్లుడు
శ్రీ హర్షిత - కార్తీక్
మనుమరాలు : పియూషి
మనుమడు : పివేష్

బంధుమిత్రులు మరియు
UTF గన్నవరం మండల శాఖ,

ఉన్మాది అరెస్టు

యువతి తండ్రి హత్య కేసు నిందితుడిని కోర్టులో హాజరుపరచిన పోలీసులు

ప్రజాశక్తి - విజయవాడ : హత్య కేసులో నిందితుడి పోలీసులు అరెస్ట్ చేశారు. సంఘటన జరిగిన గంటల వ్యవధిలో నిందితుడిని కష్ణలంక పోలీసులు అరెస్టు చేయగలిగారు. ఈనెల 27వ తేదీ రాత్రి కష్ణలంక పోలీస్ స్టేషన్ పరిధిలోని బందావన కాలనీ సమీపంలో వ్యక్తి హత్య జరిగింది. హతుడి కుమార్తె ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు సిఆర్ నెం288/2024 యు/ఎస్ 302, 307, 354 (డి) ఐపిసి కింద కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. ఈ సంఘటనను తీవ్రంగా పరిగణించిన పోలీస్ కమిషనర్ పి.హెచ్.డి.రామకష్ణ ఆదేశాల మేరకు డిసిపి అధిరాజ్ సింగ్ రాణా సూచనలతో సౌత్ ఎసిపి జి.రత్నరాజు పర్యవేక్షణలో కష్ణలంక సిఐ ఎ.మురళీ కష్ణ తమ సిబ్బందితో ప్రత్యేక బందాలుగా ఏర్పడి నిందితుడి కదలికలపై గట్టి నిఘా పెట్టారు. ఈనేపథ్యంలో శనివారం ప్రత్యేక బందాలకు వచ్చిన సమాచారం మేరకు భవానీపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని పున్నమి ఘాట్ వద్ద నిందితుడైన గడ్డం శివ మణికంఠను అదుపులోకి తీసుకుని విచారించి అరెస్ట్ చేశారు. విచారణలో విద్యాధరపురం గుప్తా సెంటర్‌కు చెందిన మణికంఠ కొంత కాలం క్రితం సోషల్ మీడియా ద్వారా బాధితురాలైన యువతికి పరిచయం అయ్యాడు. కొద్దికాలం స్నేహంగా ఉండి ఫోన్లలో మాట్లాడుకుంటున్నారు. ఈ క్రమంలో బాధితురాలితో మణికంఠ ప్రేమిస్తున్నానని చెప్పగా ఇష్టం లేదని చెప్పింది. అప్పటి నుండి బాధితురాలు మణికంఠతో మాట్లాడటం తగ్గించింది. అయినా నిందితుడు ఆ యువతి ఎక్కడికి వెళితే అక్కడికి వెళ్లి ప్రేమించాలని వేధిస్తున్నాడు. దీంతో కొద్ది రోజుల క్రితం ఆ యువతి తన తల్లిదండ్రులకు విషయం చెప్పింది. హతుడైన తండ్రి శ్రీరామ్ ప్రసాద్ తన స్నేహితులతో కలిసి మణికంఠ ఇంటికి వెళ్లి నిందితుడి తల్లితో మాట్లాడారు. నిందితుడు తల్లి వారికి క్షమాపణ చెప్పి యువతి జోలికిరాకుండా చూసుకుంటానని చెప్పింది. ఈ విషయంలో ప్రతి రోజూ తల్లీ కొడుకుల మధ్య గొడవలు జరుగుతున్నాయి. యువతి, ఆమె తండ్రి వల్లే తన తల్లి తనతో మాట్లాడటం లేదనే కోపంతో మణికంఠ పథకం వేసుకున్నాడు. యువతిని, ఆమె తండ్రిని ఫాలో అవతూ వచ్చాడు. ఈనేపథ్యంలో ఈనెల 27న యువత తన తండ్రికి భోజనం తీసుకుని కష్ణలంక పోలీస్ స్టేషన్ పరిధిలోని బందావన కాలనీలోని కిరాణా షాప్ వద్దకు వెళ్లింది. ఆమెను ఫాలో అయిన మణికంఠ ఇంటికి వెళ్లి కత్తిని తీసుకువచ్చాడు. షాపు కట్టేసే సమయం వరకు అక్కడక్కడే తిరిగాడు. కిరాణా షాపు మూసి యువతి, ఆమె తండ్రి టివిఎస్ ఎక్సెల్‌పై బయలుదేరి వస్తుండగా మణికంఠ తన బైక్‌తో ఢీకొట్టాడు. దీతో తండ్రీ కూతుళ్లు కిందపడిపోయారు. వెంటనే మణికంఠ కత్తితో యువతి తండ్రిపై విచక్షణా రహితంగా పొడిచాడు. యువతిపైనా కత్తితో దాడి చేశాడు. ఆమె చేయి అడ్డుపెట్టి గట్టిగా అరిచింది. చుట్టుపక్కల వారు రావడాన్ని గమనించిన మణికంఠ కత్తిని చూపిస్తూ అందరినీ బెదిరించి అక్కడ నుండి పరారయ్యాడు. స్థానికులు చికిత్స నిమిత్తం వారిని ఆస్పత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడి శ్రీరామ్ ప్రసాద్ మరణించాడు. తలకు, చేతికి గాయాలైన యువతి ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. అరెస్టు చేసిన నిందితుడిని పోలీసులు నగరంలోని సెకండ్ ఎఎంఎం కోర్టులో హాజరుపరిచారు.

కొత్తగా ఐదు అతిసార కేసులు నమోదు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రాంతంలో శనివారం కొత్తగా ఐదు అతిసార కేసులు నమోదయ్యాయి. జగ్గయ్యపేట పట్టణం, మండలంలోని షేర్ మహ్మద్ పేట గ్రామాల్లో ఐదు కేసులు వెలుగుచూశాయి. జగ్గయ్యపేటకు చెందిన దామల మనోజ్, ఆళ్ల జస్వంత్, మండలంలోని రెడ్డి నాయక్ తండాకు చెందిన గుగులోతు రాధా, గోపినేనిపాలెం గ్రామానికి చెందిన రామావత్ ఆదిత్య, షేర్ మహమ్మద్ పేటకు చెందిన ఆవుల మహాలక్ష్మి అతిసార బారినపడ్డారు. వీరిలో రామావత్ ఆదిత్య దామాల మనోజ్‌లను విజయవాడ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఇద్దరు జగ్గయ్యపేట ప్రభుత్వాస్పత్రిలో, ఒకరు షేర్ మమ్మద్ పేట ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రంలో చికిత్స పొందుతున్నారు. దీంతో జగ్గయ్యపేట ప్రాంతంలో అతిసార కేసుల సంఖ్య 125కు చేరింది. వీరిలో 120 మంది కోలుకుని ఆస్పత్రుల నుండి డిశ్చార్జి అయ్యారు. ఇద్దరిని విజయవాడకు రిఫర్ చేశారు. ముగ్గురు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

ఇవిఎం, వివిప్యాట్లకు భద్రత

గోదాము తనిఖీలో సిఇఒ ముఖేష్ కుమార్, కలెక్టర్ సృజన

ప్రజాశక్తి - విజయవాడ : ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ (ఈవీఎం), వీవీప్యాట్ గోదాము భద్రతకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ డా. జి.సజన తెలిపారు. శనివారం గొల్లపూడిలోని ఈవీఎం, వీవీప్యాట్ గోదామును రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ (సీఈవో) ముఖేష్ కుమార్ మీనా, జిల్లా కలెక్టర్ డా. జి.సజన.. సమన్వయ శాఖల అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా ఈవీఎం, వీవీప్యాట్ల భద్రతకు చేసిన ఏర్పాట్లను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. సీసీ కెమెరాల భద్రతా వ్యవస్థను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డా. జి.సజన మాట్లాడుతూ ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు ఈవీఎం, వీవీ ప్యాట్ గోదామును క్షుణ్ణంగా తనిఖీ చేసి, సమగ్ర నివేదికను సమర్పిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా మూడు నెలలకోసారి రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీలు చేస్తామన్నారు. ఈక్రమంలో శనివారం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి గోదామును త్రైమాసిక తనిఖీల్లో భాగంగా నిశితంగా పరిశీలించినట్లు వివరించారు. వర్షాకాలం నేపథ్యంలో అప్రమత్తతతో ప్రత్యేక రక్షణ చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, డీఆర్‌వో వి.శ్రీనివాసరావు, విజయవాడ ఆర్‌డీవో బీహెచ్ భవానీ శంకర్, కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ ఎం.దుర్గాప్రసాద్‌తోపాటు వై.రామయ్య (టిడిపి), వై.ఆంజనేయ రెడ్డి, ఎల్.శివరామ ప్రసాద్ (వైసిపి), బి.కిరణ్ (ఐఎన్‌సీ), వై.కష్ణకిషోర్ (నవతరం పార్టీ) పాల్గొన్నారు.

పటిష్ట ప్రణాళికతో పెన్షన్ల పంపిణీ

కలెక్టర్ డాక్టర్ సృజన ఆదేశం

ప్రజాశక్తి - విజయవాడ : రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఎన్‌టీఆర్ భరోసా పథకం కింద పెరిగిన పెన్షన్ మొత్తాన్ని లబ్ధిదారులకు అందించేందుకు పటిష్ట ప్రణాళికతో, సమన్వయంతో కషిచేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.సజన అధికారులను ఆదేశించారు. ఎన్‌టీఆర్ భరోసా పథకం కింద చేపట్టే సామాజిక భద్రతా పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్ నగరంలోని క్యాంపు కార్యాలయం నుంచి శనివారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీసీకి కలెక్టర్ సజన కలెక్టరేట్ నుంచి వర్చువల్‌గా హాజరయ్యారు. లబ్ధిదారులకు వారి ఇళ్లవద్దే పెన్షన్ మొత్తాన్ని అందించే కార్యక్రమం సజావుగా జరిగేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సీఎస్ దిశానిర్దేశం చేశారు. వీసీ అనంతరం కలెక్టర్ సజన డీఆర్‌డీఏ పీడీ, ఎంపీడీవో, మునిసిపల్ కమిషనర్లతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 1వ తేదీ ఉదయం ఆరు గంటలకు పెన్షన్ పంపిణీని ప్రారంభించాలన్నారు. జిల్లాలో 2,35,477 మంది పెన్షన్‌దారులకు రూ.160.53 కోట్ల మేర మొత్తాన్ని అందించాల్సి ఉందన్నారు. ప్రతి 50 మంది లబ్ధిదారులకు ఒకరు చొప్పున గ్రామ, వార్డు సచివాలయ, ఇతర ప్రభుత్వ ఉద్యోగులను మ్యాపింగ్ చేసినట్లు తెలిపారు. మొదటిరోజే 99 శాతం మేర పంపిణీ ప్రక్రియను పూర్తిచేసేందుకు కృషిచేయాలన్నారు. హెచ్‌ఐవీ బాధితులకు డీబీటీ ద్వారా పెన్షన్ మొత్తం అందుతుందని కలెక్టర్ తెలిపారు. ఈసమావేశంలో డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

డిఎస్‌కు కాంగ్రెస్ నేతల నివాళి

ప్రజాశక్తి - విజయవాడ : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మూడు సార్లు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీకి అధ్యక్షులుగానూ, రాష్ట్ర మంత్రిగా, కష్ణాజిల్లా ఇన్చార్జి మంత్రిగా పనిచేసిన ధర్మపురి శ్రీనివాస్ (డిఎస్)కు శనివారం నగర కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యాన నివాళులర్పించారు. పార్టీ నగర అధ్యక్షులు నరహరిశెట్టి నరసింహారావు, ఏఐసీసీ సభ్యులు గురునాథం, పిసిసి సభ్యులు అన్సారి పాల్గొన్నారు.

IN THE COURT OF THE CIVIL JUDGE (JUNIOR DIVISION) MOVVA
O.S. NO. 176/2022

Between :
Khasibhatla Bala Krishna Sharma .... Petitioner
Vs
1) Tammana Sesha venkata Ramesh and another .... Defendants

To,
D1) Tammana Seshavenkata Ramesh, S/o Venkata Radha Krishna Murthy, Hindu, aged about 54 years, Properties
D2) Tammana Naga Venkata Ganga Suneetha, W/o Sesha Venkata Ramesh, Hindu aged about 48 y ears
R/o D.No. 12-69/1, Ramanagaram Village, Challapalli mandal, Krishna Dist.

పైన తెలిపిన వాది వారు మీపై ప్రామిసరీ నోటు బాకీ వసూలు నిమిత్తం పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. మీకు కోర్టు నుండి మరియు పోస్టల్ ద్వారా ఎన్ని పర్యాయములు దావా సమన్లు పంపిన మీరు పై అడ్రస్‌లో వుండి ఉద్దేశ్యపూర్వకంగా సమన్లు తీసుకోవటం లేదు. కావున శ్రీ కోర్టువారు సదరు విషయమును పేపరు ప్రకటన ద్వారా తెలియపరచమని ఉత్తర్వులు ఇచ్చినారు. పై నెంబరు దావా వాయిదా ది.1-7-2024కు వేసినారు. సదరు వాయిదారోజున మీరు స్వయంగా గానీ, లేదా మీ తరపు న్యాయవాది ద్వారా గానీ కోర్టులో ఉదయం 10-10 గం.లకు హాజరయి మీకు గల ఆక్షేపణలను తెలియజేయగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా : 1-7-2024
అవనిగడ్డ,
ది.18-6-2024
ఇట్లు
సనకా రఘురామప్రసాద్, బి.కాం., బి.ఎల్.,
న్యాయవాది, అవనిగడ్డ.
సెల్ : 99499 88835

మహారాజశ్రీ గుడివాడ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
ఐ.ఏ.నెం.1372/2023 ఇన్
ఓ.ఎస్. నెం. 357/2023

బిట్వీన్:
నౌపాడ సుబ్రహ్మణ్యం ....పిటిషనర్/వాది
మరియు
తోట నవీన్ కుమార్ ....రెస్పాండెంట్/ప్రతివాది

రెస్పాండెంటు/ప్రతివాది అడ్రసు:
తోట నవీన్ కుమార్, S/o.ప్రసాద్,
హిందువు, వయస్సు 46 సం॥లు, వ్యాపారం,
డోర్ నెం.8-83, శ్రీరామపురం, గుడివాడ, కృష్ణాజిల్లా.

పై నెంబరు గల పిటిషన్లో రెస్టాండెంటు/ప్రతివాదికి కోర్టు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ తీసుకోనందున పేపరు ప్రకటన ద్వారా నోటీసులు అమలు జరుపుటకు కోర్టువారు ఉత్తర్వులు యిచ్చియున్నందున యిందుమూలముగా తెలియ జేయటమైనది. కావున ది.26-07-2024వ తేదీ ఉదయం గం॥ 10.30 ని॥ లకు శ్రీకోర్టు వారి యెదుట మీరు గాని, మీ తరపు న్యాయవాది గాని హాజరై మీ యొక్క అభ్యంతరములు వున్న యెడల తెలుపవలెను. లేని పక్షమున పరోక్షమున తీర్మానము చేయుదురు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా : 26-07-2024
ఇట్లు
వై. రవీంద్రనాథ్,
వై. విజయభాస్కర రావు,
అడ్వకేట్స్, గుడివాడ. సెల్ : 9849748700

మహారాజశ్రీ గుడివాడ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
ఓ.ఎస్. నెం. 357 / 2023

బిట్వీన్:
నౌపాడ సుబ్రహ్మణ్యం .....వాది
మరియు
తోట నవీన్ కుమార్ ..... ప్రతివాది

ప్రతివాది అడ్రసు:
తోట నవీన్ కుమార్, S/o ప్రసాద్,
హిందువు, వయస్సు 46 సం॥లు, వ్యాపారం,
డోర్ నెం.8-83, శ్రీరామపురం, గుడివాడ,
కృష్ణాజిల్లా.

పై నెంబరు గల దావాలో ప్రతివాదికి కోర్టు ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపిననూ తీసుకోనందున పేపరు ప్రకటన ద్వారా దావాసమన్లు అమలు జరుపుటకు కోర్టువారు ఉత్తర్వులు యిచ్చియున్నందున యిందుమూలముగా తెలియజేయటమైనది. కావున ది.26-07-2024వ తేదీ ఉదయం గం॥ 10.30 ని॥ లకు శ్రీ కోర్టు వారి యెదుట మీరు గాని, మీ తరపు న్యాయవాది గాని హాజరై మీ యొక్క అభ్యంతరములు వున్న యెడల తెలుపవలెను. లేని పక్షమున పరోక్షమున తీర్మానము చేయుదురు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా : 26-07-2024
ఇట్లు,
వై. రవీంద్రనాథ్,
వై. విజయభాస్కర రావు,
అడ్వకేట్స్, గుడివాడ. సెల్ : 9849748700

మొదటిపేజీ తరువాయి

రోడ్లకు మోక్షమెప్పుడో ?

రూ.2 కోట్లా 88 లక్షల 50 వేలు అవసరం. అలాగే 162.350 కిలోమీటర్ల మేర మేజర్ డిస్ట్రిక్ట్ రోడ్లు ధ్వంసంకాగా, 119.500 కిలోమీటర్ల మేర అత్యవసర మరమ్మతులకు రూ.14 కోట్లా 41 లక్షలు అవసరం అవుతాయి.

భారీగా బకాయిలు

గతం ప్రభుత్వం కాంట్రాక్టర్లకు బిల్లులను సకాలంలో చెల్లించకపోవడం సమస్యగా మారింది. మొత్తం రూ.93.04 కోట్ల మేర బకాయిలు చెల్లించాల్సి ఉంది. వైసిపి సర్వే సంస్థ ఐప్యాక్ సూచించిన పనులను చేసిన కాంట్రాక్టర్లకు రూ.11.44 కోట్లు, సిఆర్ఎఫ్ పనులకు రూ.60 కోట్లు, ప్యాచ్ వర్క్‌లు చేసిన కాంట్రాక్టర్లకు రూ.4.60 కోట్లు, న్యూ డెవలప్‌మెంట్ బ్యాంకు (ఎన్‌డిబి) నిధులతో చేసిన పనులకు రూ.17 కోట్ల మేర కాంట్రాక్టర్లకు చెల్లించాల్సి ఉంది.

ఈ రోడ్లు పూర్తయ్యేదెప్పుడో ?

ఎన్నికలకు కొద్ది రోజుల ముందు అవనిగడ్డ -కోడూరు రహదారి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం హడావుడిగా రూ.16 కోట్లు కేటాయించింది. కాంట్రాక్టు సంస్థ పనులను ప్రారంభించింది. అయితే ఎన్నికల తర్వాత పనులు నిలిచిపోయాయి. పామర్రు-చల్లపల్లి రోడ్డులో కొడాలి - పామర్రు మధ్య రోడ్డు పూర్తిగా ధ్వంసమైంది. గోతులతో నిండిపోయింది. కంకిపాడు - గుడివాడ రోడ్డు కూడా పూర్తిగా దెబ్బతినిపోయింది. ఈరోడ్డుపై ప్రయాణం ప్రమాదకరంగా మారింది. కనీసం ప్యాచ్ వర్క్‌లు చేసేందుకు కూడా వీలుకాని విధంగా ధ్వంసమైంది. ఈ రోడ్లను పూర్తి స్థాయిలో నూతనంగా నిర్మించడానికి నూతన ప్రభుత్వం చొరవ తీసుకోవాల్సిన అవసరం ఉంది.

లోక్ అదాలత్‌లో 1940 కేసుల పరిష్కారం

అన్ని కోర్టుల ప్రాంగణాల్లో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. జిల్లావ్యాప్తంగా ఉన్న అన్ని కోర్టుల ప్రాంగణాలు కలిపి 40 లోక్ అదాలత్ బెంచ్లు ఏర్పాటు చేసి 1940 పెండింగ్ కేసులు రాజీ ద్వారా పరిష్కరించారు. వీటిలో 6 బెంచ్‌లను మచిలీపట్నం కోర్టు ఆవరణలో నిర్వహించినట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్‌పర్సన్ అరుణ సారిక తెలిపారు. జాతీయ లోక్ అదాలత్‌లో 1144 క్రిమినల్ కేసులు, 180 సివిల్ కేసులు పరిష్కరించారు. 82,364 చెక్ బౌన్స్, మోటార్ వాహన ప్రమాద క్లెయిమ్‌లకు గాను రూ.69.3 లక్షలు నష్టపరిహారంగా ఇచ్చేందుకు ఉత్తర్వులు జారీ చేశారు. ఇందుకు ఇన్సూరెన్స్ కంపెనీలు అంగీకరించాయి. ప్రిలిటిగేషన్ కేసులను పరిష్కరించి అవార్డులు అందించారు. విజయవాడ కోర్టుల్లో 770 కేసులు, మచిలీపట్నం కోర్టుల్లో 365, గుడివాడ కోర్టుల్లో 105, నందిగామ కోర్టుల్లో 67, నూజివీడు కోర్టుల్లో 145, మైలవరం కోర్టుల్లో 57, జగ్గయ్యపేట కోర్టుల్లో 59, బంటుమిల్లి కోర్టుల్లో 33, కైకలూరు కోర్టుల్లో 108, తిరువూరు కోర్టుల్లో 77, గన్నవరం కోర్టుల్లో 9, అవనిగడ్డ కోర్టుల్లో 53, ఉయ్యూరు కోర్టుల్లో 37, మొవ్వ కోర్టుల్లో 55, కేసులు పరిష్కరించినట్లు న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.వి.రామ కష్ణయ్య తెలిపారు. మచిలీపట్నం కోర్టు ఆవరణలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారిక, ఇతర న్యాయమూర్తులు, న్యాయవాదులు, లోక్ అదాలత్ బెంచ్ సభ్యులు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.వి.రామ కష్ణయ్య పాల్గొన్నారు.

జిల్లా విపత్తు స్పందన మరియు అగ్నిమాపక అధికారి వారి కార్యాలయము
ఎన్‌టిఆర్ జిల్లా, విజయవాడ.

బహిరంగ ప్రకటన

జిల్లా విపత్తు స్పందన మరియు అగ్నిమాపక అధికారి వారి కార్యాలయము, ఎన్‌టిఆర్ జిల్లా, విజయవాడ, సోనోవిజన్ ఎదురుగా, లెనిన్ సెంటర్ దగ్గరలో ఆరండల్ పేట, విజయవాడ నందు భవనం లోని గ్రౌండ్ ఫ్లోర్ నందు 3 షాపులు అనగా షాప్-1బి292.0 చ.అడుగులు, షాప్ - 2 254.0 చ.అడుగులు మరియు షాప్-3 196.0 చ.అడుగుల విస్తీర్ణం లో 3 సంవత్సరాలు లీజుకు ఇచ్చుటకు గాను సీల్డ్ టెండర్లు కోరడమైనది. ఈ టెండర్లలో పాల్గొనదలచిన వారు టెండర్ ఫారంలను రూ.500/- లు డి.డి. జిల్లా విపత్తు స్పందన మరియు అగ్నిమాపక అధికారి, ఎన్‌టిఆర్ జిల్లా, విజయవాడ వారి పేరు మీద గాని లేదా నగదు చెల్లింపు పై గానీ జిల్లా విపత్తు స్పందన మరియు అగ్నిమాపక అధికారి, ఎన్‌టిఆర్ జిల్లా, విజయవాడ వారి వద్ద నుండి తీసుకొని టెండర్ ను దాఖలు చేయవలెను. టెండరు ఫారం తీసుకోదలచిన వారు అప్లికేషన్ కొరకు రూ.100/- చెల్లించవలసి ఉంటుంది. టెండర్ ఫారంలను తేది: 01-07-2024 ఉదయం 10.00 గం. నుండి జారీ చేయబడును. సీల్డ్ టెండర్లు దాఖలు చేయు చివరి తేది: 08-07-2024 సాయంత్రం 05.00 గం. లోపు జిల్లా విపత్తు స్పందన మరియు అగ్నిమాపక అధికారి, ఎన్‌టిఆర్ జిల్లా, విజయవాడ వారి కార్యాలయములో ఉంచిన సీల్డ్ టెండర్ బాక్స్ లో వేయవలెను. టెండర్ మరియు లీజు నియమ నిబంధనలను జిల్లా విపత్తు స్పందన మరియు అగ్నిమాపక అధికారి వారి కార్యాలయములో అందుబాటులో ఉంచడమైనది. సీల్డ్ టెండర్లు జిల్లా విపత్తు స్పందన మరియు అగ్నిమాపక అధికారి వారి కార్యాలయము వద్ద తేది:09-07-2024 ఉదయం 11.00 గం.లకు తెరవబడును.

జిల్లా విపత్తు స్పందన & అగ్నిమాపక అధికారి,
ఎన్‌టిఆర్ జిల్లా, విజయవాడ.

ఉత్తమ ఫలితాలు సాధించడం అభినందనీయం : డివైఇఒ

ప్రజాశక్తి-అవనిగడ్డ : గత ఐదు ఆరు సంవత్సరాల నుండి అవనిగడ్డ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థులు జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో నిలబడి మంచి ఫలితాలు సాధిస్తున్నారని డిఐఈవో సాల్మన్ రాజు తెలిపారు. శుక్రవారం సాయంత్రం అవనిగడ్డ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో ఇంటర్మీడియట్ జూనియర్ కళాశాల అధ్యాపకులతో డిఐఈఓ సాల్మన్ రాజ్, జిల్లా విద్యాశాఖ అధికారి తెహరా సుల్తానా, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రేఖ రాణి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సాల్మన్ రాజు మాట్లాడుతూ జూనియర్ కళాశాలలో అవనిగడ్డ జూనియర్ కళాశాల ఇంటర్మీడియట్ ఫలితాలలో మంచి ఫలితాలు సాధించడం అందుకు అధ్యాపకుల కృషి అభినందనీయం అన్నారు. దీనితోపాటు విద్యార్థుల సంఖ్యను పెంచే విధంగా కషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లు ఎస్. శివశంకరరావు, టి వి రామదాసు, కళాశాల అధ్యాపకులు ఉపాధ్యా యులు తదితరులు పాల్గొన్నారు.

ఎక్స్ అఫిషియో సభ్యునిగా బోడె ప్రసాద్ ప్రమాణస్వీకారం

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఉయ్యూరు నగరపంచాయతీ కౌన్సిల్ ఎక్స్ అఫీషియో మెంబరుగా పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్ ప్రమాణ స్వీకారం చేశారు. నగరపంచాయతీ కార్యాలయంలో ఛైర్మన్ వల్లభనేని సత్యనారాయణ అధ్యక్షతన శనివారం జరిగిన కౌన్సిల్ అత్యవసర సమావేశంలో కౌన్సిల్ ఎక్స్ అఫీషియో మెంబరుగా బోడెప్రసాద్ చేత నగరపంచాయతీ కమిషనర్ పాయసం వెంకటేశ్వరరావు ప్రమాణ స్వీకారం చేయించారు. కౌన్సిల్ సమావేశంలో అజెండా ఆమోదం అనంతరం జరిగిన కౌన్సిల్ సాధారణ సమావేశంలో ఎజెండాలోని పలు అంశాలను ఏకగ్రీవంగా కౌన్సిల్ ఆమోదం తెలిపింది. 13, 14 వార్డుల్లో అంగన్వాడీ కేంద్రంకు సొం తభవనం ఏర్పాటుచేయాలని కౌన్సిలర్ కోరాడ వెంకటలక్ష్మి కౌన్సిల్ దష్టికి తీసుకువచ్చారు. అర్హులైన వారందరికి టిడ్కో ఇళ్లు మంజూరు చేయాలని 20వ వార్డు కౌన్సిలర్ పంద్రాజు సుధారాణి అన్నారు.

నాంచారమ్మ తల్లి హుండీ ఆదాయం రూ.4.77 లక్షలు

ప్రజాశక్తి-కోడూరు : కోడూరు మండల పరిధిలోని విశ్వనాథపల్లి గ్రామంలో వేంచేసి యున్న శ్రీ అద్దంకి నాంచారమ్మ అమ్మవారి ఆలయ హుండీ ఆదాయం 94 రోజులకుగాను 4,77,707 రూపా యలు వచ్చినట్లు ఆలయ ఈవో సిహెచ్ సుధాకర్ తెలిపారు. శనివారం మచిలీపట్నం తనిఖీ అధికారి శ్రీనివాసరావు పర్యవేక్షణలో హుండీ లెక్కించినట్లు తెలిపారు. గ్రామస్తులు, దేవాదాయ

సజావుగా పింఛన్లు పంపిణీ చేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : వచ్చే జులై 1వ తేదీన లబ్ధిదారులందరికీ సజావుగా పింఛన్లు పంపిణీ చేయుటకు సంసిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి చాంబర్ నుండి ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లతో జులై ఒకటో తేదీన పంపిణీ చేయనున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్లపై వీడియో కాన్ఫరెన్స్ . నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 2,42,321 మంది లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేయవలసి ఉందన్నారు. గతంలో 72.50 కోట్ల రూపాయలు పంపిణీ చేయగా ప్రస్తుతం పెంచిన పింఛను మొత్తం ప్రకారం 162.42 కోట్ల రూపాయలు పంపిణీ చేయవలసి ఉందన్నారు. అన్ని గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులు నూటికి నూరు శాతం నగదును బ్యాంకుల నుండి తీసుకొని జాగ్రత్తగా భద్రపరచుకోవాలన్నారు. పింఛనుకు సంబంధించి రూట్ మ్యాప్ ను సిద్ధం చేసుకుని ఆ ప్రకారంగా జులై ఒకటో తేదీన పింఛను లబ్ధిదారులందరికీ పంపిణీ చేయా

పింఛన్ల పంపిణీపై వీడియోకాన్ఫరెన్స్ నిర్వహిస్తున్న కలెక్టర్

లన్నారు. విధుల్లో ఉన్న ప్రతి ఒక్క ఉద్యోగి బయోమెట్రిక్ పరికరాలను సరిగా పనిచేస్తున్నాయా లేదా పరీక్షించుకోవాలన్నారు. ప్రతి ఒక్క ఉద్యోగి వారి లాగిన్ లో ఉన్న పింఛన్లు అన్ని పూర్తిగా పంపిణీ చేయాలన్నారు. పింఛన్లతో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి లేఖను కూడా పింఛన్దారులకు అందజేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డిపిఓ నాగేశ్వర్ నాయక్ మునిసిపల్ కమిషనర్లు ఎంపీడీవోలు పాల్గొన్నారు .

గుర్తింపుకార్డులివ్వాలని సంతకాల సేకరణ

ప్రజాశక్తి-ఉంగుటూరు : కౌలు రైతులకు భూ యజ మాని అంగీకారంతో సంబంధం లేకుండా నేరుగా భూమి సాగు చేస్తున్న కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని కౌలు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు టి వి లక్ష్మణస్వామి కోరారు. శనివారం మండలంలోని వెల్దిపాడు గ్రామంలో కౌలు రైతుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా లక్ష్మణస్వామి మాట్లాడుతూ 2019 లో అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం 2011 భూ ఆధీకత కౌలు రైతు చట్టం లో మార్పు చేసి భూమి యజమాని అనుమతి తో గుర్తింపు కార్డులు మంజూరు చేసిందన్నారు. దీనివల్ల అనేకమంది కౌలు రైతులు అనేక రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొని వ్యవసాయ సాగుచేశారన్నారు. ప్రస్తుతం అధికారంలో కి వచ్చిన కూటమి ప్రభుత్వం కౌలు రైతుల రక్షణ కోసం 2011 లో ఏర్పాటు చేయబడిన భూ ఆధీకత చట్టం ద్వారా భూమి యజమాని తో సంబంధం లేకుండా కౌలు రైతులకు గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని, అదే విధంగా బ్యాంకులు ద్వారా ఋణాలు మంజూరు చేసి కౌలు రైతులను ఆదుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కు

మాట్లాడుతున్న లక్ష్మణస్వామి

వినతి పత్రం అందజేసేందుకు రైతులతో సంతకాలు చేయించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి అజ్మీరా వెంకటేశ్వరరావు, కౌలు రైతు సంఘం మండల నాయకులు ఆనందరావు, కోటయ్య, వెంకటేశ్వరరావు, రాంపండు, కౌలు రైతులు పాల్గొన్నారు.

పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి-బంటుమిల్లి : బంటుమిల్లి మండలం చోరంపూడి గ్రామంలో ప్రభుత్వ హైస్కూల్‌లో విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫాంను పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకుని ప్రయోజకులు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జడ్పిటిసి మలిశెట్టి వెంకటరమణ, అంగర రంగనాథ్, యల్లార్తి లీలా కృష్ణ, కోనపురెడ్డి వీరబాబు పాల్గొన్నారు

డ్రైన్లలో చెత్త వేస్తే చర్యలు : ఎంఎల్ఎ

ప్రజాశక్తి - గుడివాడ : రాబోయే 5 ఏళ్ళలో కొత్త గుడివాడను రూపొందించడమే తన లక్ష్యమని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. శనివారం ఏలూరు రోడ్డులోని ప్రధాన డ్రైన్‌లో జరుగుతున్న డీ సిల్ట్ తొలగింపు పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ తమ స్వార్థం కోసం కొందరు వ్యాపారులు మున్సిపల్ డ్రైన్‌ను పూర్తిగా పూడ్చి వేసేలా నిర్మాణాలు చేయడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోసారి ఇలాగే చేస్తే సదరు వ్యాపారులకు జరిమానా విధించాలని అధికారులకు సూచించారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా సిల్ట్‌ను తొలగించాలని అధికారులకు చెప్పారు. డి సిల్ట్ ప్రక్రియ పూర్తయితే వర్షాలు కురిసినా రోడ్లపై నీరు నిలిచే పరిస్థితి ఉండదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, పలువురు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

ఆందోళన చేస్తున్న డ్రైవర్లు

ఆర్‌టిసి డ్రైవర్‌పై దాడి : కేసు నమోదు

ప్రజాశక్తి - గుడివాడ : ఆర్టీసీ డ్రైవర్‌పై దాడి చేసిన ఘటనలో ఇద్దరు వ్యక్తులపై గుడివాడ 2 టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం ఈనెల 28వ తేదీన సాయంత్రం సుమారు 6.15 గంటల సమయంలో అవనిగడ్డ డిపోకు చెందిన ఆర్టీసీ హయ్యర్ బస్ డ్రైవర్ ఆర్టీసీ బస్సును నడుపుకుంటూ అవనిగడ్డ నుంచి గుడివాడ ఆర్టీసీ బస్టాండ్‌కి వస్తూ గుడివాడ ఆర్టీసీ బస్టాండ్ దగ్గరలో గల హోటల్ అతిథి వద్దకు వచ్చేసరికి ఆ సమయంలో అక్కడ సదరు ఆర్టీసీ బస్సు ముందు మద్యం మత్తులో ఉన్న కారు డ్రైవరు బస్సుకు కారు అడ్డంగా పెట్టి తీయమన్నందుకు బస్సు డ్రైవర్‌పై దాడిచేశాడు. అంతట జనమంత పోగవడంతో కారుతో అక్కడినుంచి వెళ్లిపోయాడు. మరలా తర్వాత ఆర్టీసీ డ్రైవర్ బస్సును ఆర్టీసీ బస్టాండ్‌లోకి వెళ్లి ప్యాసింజర్లు దిగిన తర్వాత బస్సుడ్రైవర్ బస్సు దిగగా మళ్లీ అదే వ్యక్తి మరో వ్యక్తిని వెంటబెట్టుకుని వచ్చి మళ్లీ ఆర్టీసీ డ్రైవర్ పై ఇద్దరూ కలిసి దాడి చేశారు. ఈ విషయమై ఆర్‌టిసి డ్రైవర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు గుడివాడ టూ టౌన్ పోలీస్ స్టేషన్ సీఐ ఎం నాగ దుర్గారావు ఆదేశాల మేరకు ఎస్ఐ పూడి నాగరాజు గారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సిఐటియు ఖండన

బస్ డ్రైవర్‌పై దాడిని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్‌సిపి రెడ్డి ఖండించారు. ఈ సందర్భంగా ఆర్‌సిపి రెడ్డి మాట్లాడుతూ దాడి చేసిన వాళ్ల మీద కఠిన చర్యలు తీసుకోవా లన్నారు. నేడు రాష్ట్రంలో బస్సుల డ్రైవర్లకి రక్షణ కరువైందన్నారు.

14 మంది జూదరుల అరెస్టు

ప్రజాశక్తి-కోడూరు : కోడూరు మండల పరిధిలోని బసవవాని పాలెం గ్రామ సమీపంలో గుట్టుగా నిర్వహిస్తున్న కోడిపందాల శిబిరంపై కోడూరు ఎస్సై పి.శిరీష ఆధ్వర్యంలో శనివారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడులలో 14 మందిని అరెస్ట్ చేసి 2 కార్లు, 2 కోళ్లు,12 వేల నగదు స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై శిరీష తెలిపారు.

రమ్యకృష్ణ మృతి తీరనిలోటు : ఎంఎల్ఎ

ప్రజాశక్తి-ఉంగుటూరు : తెలుగుదేశం పార్టీ ఉంగుటూరు మండల తెలుగుమహిళా అధ్యక్షురాలు మండవ రమకృష్ణ ఆకస్మిక మరణం ఆమె కుటుంబానికే కాకుండా తెలుగుదేశం పార్టీకి తీరని లోటని గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పేర్కొన్నారు. నాలుగురోజుల క్రితం షిరిడి వద్ద రోడ్డు ప్రమాదంలో మతి చెందిన రమ్యకృష్ణ కుటుంబ సభ్యులను శనివారం ఉదయం ఉంగుటూరు మండలం పెద్దావుటపల్లి లోని రమ్య స్వగృహంలో వెంకట్రావ్, జ్ఞానేశ్వరి దంపతులు పరామర్శించి ఓదార్చారు. రమ్యకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈసందర్భంగా వెంకట్రావ్ మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు రమ్యకృష్ణ ధైర్యంగా పనిచేస్తూ పార్టీ అభివద్ధి కషి చేశారని గుర్తు చేసారు. పార్టీ అధికారంలో రావటం కోసం ఎంతగానో కషిచేసిన రమ్యకృష్ణ పార్టీ అధికారంలోకి వచ్చిన కొద్ది రోజులలో మరణించడం బాధాకరమన్నారు.

పలువురికి సత్కారం

ప్రజాశక్తి-పెడన : విధి నిర్వహణలో శక్తివంచన లేకుండా కషి చేశారని ఎంపీపీ రాజుల పాటు వాణి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో కార్యాలయ పర్యవేక్షకులు బాలాజీ, అటెండర్ ఎస్ వెంకటేశ్వరరావుల పదవీ విరమణ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఎంపీడీవో రెడ్డయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశానికి మండలంతో పాటు నియోజకవర్గంలోని గూడూరు, బంటుమిల్లి, కత్తివెన్ను మండ లాల నాయకులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం పూలమాలలు వేసి శాలువాలతో వారిని సత్కరించారు.

లోక్‌అదాలత్‌తో సత్వర న్యాయం

ప్రజాశక్తి-ఉయ్యూరు : కక్షిదారులకు రాజీమార్గమే రాచమార్గమని దానికి జాతీయ లోక్ అదాలత్ ఒక వేదికను ఉపయోగించు కొనడం ద్వారా సత్వర న్యాయం జరుగుతుందని జూనియర్ సివిల్ జడ్జ్ శ్రీహరి అన్నారు. శనివారం జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా కక్షిదారులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఐపిసి కేసులు 29, చెక్ బౌన్స్ కేసులు2, సివిల్ కేసులు 4 పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కాగిత గోపీచంద్, సీనియర్ న్యాయవాది టి.చంటిబాబు మోర్ల అంక శ్రీనివాసరావు, నాగేశ్వరరావు ధనలక్ష్మి, మాదల ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బంటుమిల్లి : రాజీ పడ్డ దగ్గ కేసులను రాజీ చేసుకుని విలువైన సొమ్ము, సమయం ఆదా చేసుకోవచ్చని బంటుమిల్లి జూనియర్ సివిల్ జడ్జి కోర్టు మెజిస్ట్రేట్, మండల న్యాయ సేవా సాధికార కమిటీ ఛైర్మన్ ఎం భాస్కర్ రావు అన్నారు. శనివారం స్థానిక కోర్టు ప్రాంగణంలో మెగా జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మెజిస్ట్రేట్ భాస్కరరావు మాట్లాడుతూ కక్షిదారులు కక్షలు, కార్పణ్యాలు పోకుండా కోర్టులో రాజీ పడదగ్గ కేసులను రాజీ చేసుకోవడం ద్వారా వారి విలువైన సొమ్ము, సమయం ఆదా చేసుకునే మార్గం ఉందన్నారు. అలాగే లోక్ అదాలత్ ద్వారా రాజీ పడిన కేసులను అప్పీలు చేసుకునే వేసులుబాటు లేదన్నారు. రోజులు తరబడి కోర్టులు చుట్టూ తిరగకుండా అవసరమైన కేసులను రాజీ చేసుకుని ప్రశాంత వాతావ రణంలో కక్షిదారులు ఉండవచ్చు అన్నారు.శనివారం జరిగిన లోక్అదాలత్‌లో సివిల్ కు సంబంధించి మూడు కేసులు, ఎక్సైజ్ మరియు క్రిమినల్ కి సంబంధించి 30 కేసులు రాజీ అయ్యాయి. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు యాళ్ళ సోమశేఖర్ (శ్యాం బాబు), న్యాయవాదులు ఈవిఎస్ రాయుడు, పళ్లెం వీర వెంకటేశ్వరరావు, తమ్మన సురేష్, పులి పవన్ కుమార్, సుధా బత్తుల సురేష్, మోజాస్, సూర్య ఉన్నారు.

బంటుమిల్లిలో లోక్‌అదాలత్ నిర్వహిస్తున్న దృశ్యం

విద్యార్థి తేజేశ్వర్‌కు రూ.1.60 కోట్ల రివార్డు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ఐఐటీ అడ్వాన్స్డ్ 2024 ఫలితాల్లో అత్యంత ప్రతిభ కనుబరిచిన విద్యార్థులకు విజయవాడ పిట్జీ కళాశాల రివార్డులను అందించింది. ఇందులో భాగంగా కళాశాల క్యాంపసులో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఏపీ ముఖ్యమంత్రి కార్యదర్శి పిఎస్ ప్రద్యుమ్న ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థు లకు రివా ర్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఐఐటీ అడ్వాన్స్డ్ ఫలితాల్లో దేశంలోనే 8వ ర్యాంకు సాధించిన కోడూరు తేజేశ్వర్ 1 కోటి 60 లక్షలు రివార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రద్యుమ్న మాట్లాడుతూ ఐఐటీ ఫలితాల్లో తేజేశ్వర్ 8వ ర్యాంకు సాధించడం రాష్ట్రానికే గర్వకారణమని కొనియాడారు. ప్రతి విద్యార్థుల్లో క్రమశిక్షణ, పట్టుదల ఉంటే ఇలాంటి విజయాలు సాధించడం సాధ్యమవుతుందని తెలిపారు. విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసి వినూత్నమైన బోధన అందించడంలో పిట్జీ కళాశాలకు దక్కుతుందన్నారు. విలువలతో కూడిన విద్యను అందిస్తూ టాపర్‌లుగా నిలిచిన విద్యార్థులకు పెద్ద మొత్తంలో రివార్డులు అందించడం పిట్జీ కళాశాలకు ప్రత్యేకత స్థానంలో నిలిచిందన్నారు. రివార్డులు అందుకున్న విద్యార్థులు సాయి కార్తీక్ 16 లక్షలు, పవన్ సాయి సుభాష్ 14లక్షలు, పవన్ చంద్ర 5 లక్షలు, కామేశ్వరరావు 5లక్షలు, విశాల్ రెడ్డి 2లక్షలు, సత్యనారాయణ సాకేత్ , విష్ణువర్ధన్ రెడ్డి, సాయి లోకేష్, గణేష్‌లకు లక్ష చొప్పున రివార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ పిన్నెపు రమేష్ బాబు, అధ్యాపక బృందం, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎంపి చిన్నికి సత్కారం

ప్రజాశక్తి - భవానీపురం : తానెప్పుడూ అందరి మనిషిని, ప్రజల మనిషిని అని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. శనివారం మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న ఇంటివద్ద జరిగిన అభినందన సభలో విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్‌ను టిడిపి నాయకులు బుద్దా వెంకన్న, నాగుల్ మీరా, చెన్నుపాటి శ్రీనివాస్, పట్టాభి, కాండ్రేగుల రవీంద్ర ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కేశినేని చిన్ని మాట్లాడుతు బుద్దా వెంకన్న, నాగుల్ మీరా ప్రోత్సాహంతోనే తాను రాజకీయాల్లోకి వచ్చానని చెప్పారు. కేశినేని నాని ఆనాడు చేసిన వ్యాఖ్యలు తనను బాధించాయని అన్నారు. చంద్రబాబుకు తాను మొదటి నుంచీ అభిమానినని, ఆయన సారధ్యంలో పని చేసే అవకాశం తనకు వచ్చిందనిచెప్పారు. అందరి కష్టం వల్లే నేను ఎంపిగా గెలిచానని అన్నారు. మాజీ ఎమ్మెల్సీ, టిడిపి నేత బుద్దా వెంకన్న మాట్లాడుతూ రాజకీయాల్లో పదవులు వస్తాయి, పోతాయని కానీ కమిట్‌మెంట్ చాలా ముఖ్యమని అటువంటి కమిట్‌మెంట్ ఉన్న వ్యక్తి చిన్ని అని అన్నారు. అవతల వారు వ్యక్తిగత దూషణలు చేసినా సమన్వయంతో ఉన్నారని ప్రశంసించారు. టిడిపి నాయకులు నాగుల్ మీరా మాట్లాడుతు కేశినేని శివనాథ్ చిన్ని వంటి నేత ఎంపి కావడం సంతోషమన్నారు.


చిన్నితో బుద్దా వెంకన్న, నాగుల్‌మీరా

దేవస్థానానికి ఆభరణాలు బహూకరణ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి స్వర్ణాభరణ భూషితముగా దర్శనమివ్వనున్న మల్లేశ్వర స్వామి వారి దేవాలయానికి జయభేరి టెంపుల్ వీధి, నార్సింగి సర్వీస్ రోడ్, హైదరాబాద్‌కు చెందిన మాగంటి సత్యనారాయణ మూర్తి, మధురావు మరియు కుటుంబసభ్యులు శ్రీ మల్లేశ్వర స్వామి వారికి అలంకరణ నిమిత్తం కానుకగా సుమారు రూ. 40 లక్షల పైగా విలువజేయు రాగి రేకు మీద బంగారు తాపడం వేసిన నాగాభరణం, జఠార్ఘూటం, నాగ పడగ, పానమట్టం, ధారా పత్తం, మకర తోరణం, ఇతర ఆభరణములను శనివారం ఆలయ కార్యనిర్వాహనాధికారి కె.ఎస్.రామారావుని కలిసి దేవస్థానానికి అందజేశారు. ఆలయ అధికారులు దాత కుటుబానికి శ్రీ అమ్మవారి దర్శనం కల్పించగా, వేదపండితులు వేదాశీర్వచనం చేయగా ఆలయ ఇఒ దాత కుటుంబానికి అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, చిత్రపటం అందజేశారు. ఈ ఆభరణాలకు ఆలయ ఇఒ సమక్షంలో శాస్త్రోక్తంగా ఆలయ వైదిక సిబ్బందిచే శుద్ధి కార్యక్రమాలు నిర్వహించి స్వామి వారికి అలంకరణ చేశారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి : సత్యబాబు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : నగరంలో మున్సిపల్ కార్మికుల సమస్యలను నూతన ప్రభుత్వం పరిష్కరించి వారికి న్యాయం చేయాలని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు, 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు విజ్ఞప్తి చేశారు. 48వ డివిజన్ పరిధిలోని శానిటరీ కార్మికులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బోయి సత్యబాబు మాట్లాడుతూ గత ఫిబ్రవరి మాసం హెల్త్ అలవెన్స్ బకాయిలు ఒక్కొక్క కార్మికులకు రూ. 6 వేలు చొప్పున మూడువేల మంది కార్మికులకు చెల్లించాల్సి ఉందన్నారు.. ఎన్నికల్లో పనిచేసిన కార్మికులకు వేతనాలు ఇవ్వాలని, యూనిఫామ్ సబ్బులు, కొబ్బరి నూనె, చెప్పులు విడుదల చేయాలన్నారు. పుష్కాట్లు తోపుడు బళ్ళు పనిముట్లు అందించాలని, వారాంతపు సెలవులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. మస్టార్ టైం ఐదు నిమిషాలు ఆలస్యం పేరుతో ఫ్రీ డ్యూటీలు వేధింపులు ఆపాలని, సీఎల్ ప్రతినెల అమలు చేయాలన్నారు. కార్మికుల సంఖ్యను పెంచాలని, పని భారం ఒత్తిడి తగ్గించాలని, పార్కు, ఇంజనీరింగ్ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని, ఇల్లు లేని కార్మికులకు ఇల్లు కల్పించాలి కోరారు.

పారిశుధ్య కార్మికులతో మాట్లాడుతున్న సత్యబాబు

బ్యాంకు అభివృద్ధికి కృషి : చైర్మన్ వేమూరి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : పార్టీలకు, రాజకీయాలు అతీతంగా బ్యాంకు అభివృద్ధి పథంలో పయనింపచేస్తూ ఖాతాదారులకు మంచి సేవలను అందిస్తున్నామని ది గాంధీ కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ చైర్మన్ వేమూరి వెంకట్రావు అన్నారు. గవర్నరు పేటలోని బ్యాంకు కార్యాలయంలో శనివారం సాయంత్రం విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీ కో ఆపరేటివ్ బ్యాంకుకు 96 సంవత్సరాల చరిత్ర ఉందని ఎంతో మంది ఖాతాదారులను చేరుకున్నామని, నూతన పథకాలు, ఆకర్షణీయమైన వడ్డీని అందిస్తూ సేవలు అందిస్తున్నామని తెలిపారు. 12 శాఖలతో 1200 కోట్ల రూపాయల టర్నోవర్ బ్యాంకు చేస్తుందన్నారు. బ్యాంకు అభివృద్ధికి డైరెక్టర్లు, బ్యాంకు మేనేజర్లు ఎంతో కృషిచేస్తున్నారని తెలిపారు. ఇటీవల కొన్ని పత్రికలలో బ్యాంకుపై అనేక విధాలుగా రాస్తున్నారని దీని కారణంగా ఖాతాదారులు ఆందోళన చెందుతున్నారన్నారు. బ్యాంకు అభివృద్ధికి కూడా ఆటంకం కలుగుతుందని ఎవరైనా వార్త రాసే క్రమంలో బ్యాంకు యాజమాన్యాన్ని కలిసి వివరణ తీసుకుని ఇస్తే బాగుంటుందని అన్నారు. బ్యాంకు పటమట శాఖలో అవినీతి జరిగిందంటున్నారని పటమట శాఖలో ఎటువంటి అవినీతి జరగలేదని తెలిపారు. ఈ సమావేశంలో బ్యాంకు వైస్ చైర్మన్ అబ్దుల్ ఖయ్యూమ్ అన్సారీ, డైరెక్టర్లు సగ్గుర్తి నాగేశ్వరరావు, కోగంటి వెంకట రామయ్య, టివిఎస్ ఆంజనేయరాజు, సగ్గురి వెంకటేశ్వరరావు, భోగాధి శివరామకృష్ణప్రసాద్, సజ్జ వెంకట నాగ సుభాష్ తేజ, సుంకరకిషోర్ బాబు, పాల్గొన్నారు.

మాట్లాడుతున్న చైర్మన్ వేమూరి వెంకట్రావు

పారిశుధ్య పనులు

ప్రజాశక్తి - కంచికచర్ల : కంచికచర్ల గ్రామ పంచాయతీ పరిధిలోని శనివారం పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యల్లోభాగంగా గ్రామ పంచాయతీ పరిధిలో కాలువల్లో జేసిబీతో పూడిక తీసే పనులు చేపట్టారు. సర్పంచ్ వేల్పుల. సునీత ఆధ్వర్యంలో చేవిటికల్లు రోడ్డు సెంటరు నుండి గోకరాజు పల్లి కాలనీ అంబేద్కర్ కాలనీ, అరుంధతి కాలనీ, ఇందిరా కాలనీ, వసంత కాలనీ, మోడల్ కాలనీలలోని డ్రైనేజీ పూటిక తీత పనులు చేపట్టారు. వర్షాకాలం కావడంతో గ్రామంలో డ్రైనేజీలు పొంగి రోడ్లమీద వర్షపు నీరు ప్రవహించకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ప్రజలు దోమ కాటుకు గురై డెంగ్యూ మలేరియా అంటువ్యాధులు విజృంభించకుండా తగు జాగ్రత్తల నిమిత్తం దృష్టిలో ఉంచుకొని డ్రైనేజీ పూడికతీత పనులు అతివేగంగా చేపట్టామని సర్పంచ్ సునీత. తెలిపారు. రోడ్లపైకి ఎక్కడా మురుగునీరు చేరకుండా ప్రణాళిక ప్రకారం గ్రామంలో పూడికతీత పనులకు శ్రీకారం చుట్టామని, మురుగు నీరు నిల్వ ఉండే ప్రాంతాలను గుర్తించి, మురుగునీరు నిలవకుండా కాలువలు కూడా శుభ్రం చేశారు. రోడ్లవెంట బ్లీచింగ్ చల్లించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి బ్రహ్మం, శానిటరీ మేస్త్రిలు బెజ్జం భుషణం, సిహెచ్.సుధాకర్, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

పనులు పర్యవేక్షిస్తున్న సర్పంచ్ సునీత

చట్టాలపై అవగాహన అవసరం : జడ్జి

ప్రజాశక్తి - నందిగామ :

చట్టాల పట్ల ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని నందిగామ సీనియర్ కోర్టు సివిల్ జడ్జి వి.లక్ష్మీరాజ్యం పేర్కొన్నారు. శనివారం జాతీయ లోక్ అదాలత్ నందిగామలో జరిగింది. నందిగామ సీనియర్ కోర్టు సివిల్ జడ్జి లక్ష్మీరాజ్యం, ప్రిన్సిపుల్ జూనియర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. జడ్జిలు మాట్లాడుతూ లోక్ అదాలత్ వల్ల ప్రశాంత వాతావరణంలో ఇరు వర్గాల వారు రాజీ చేసుకుంటే సమయం, ఖర్చులు ఆదా అవుతాయన్నారు. ఇరు వర్గాల మధ్య సత్సంబంధాలు మెరుగుపడతాయని జడ్జీలు పేర్కొన్నారు. నందిగామ బార్ అసోసియేషన్ అధ్యక్షులు నంద్రు బాబు విద్యాసాగర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అద్దంకి మణిబాబు, జాయింట్ సెక్రెటరీ ఎక్కిరాల హనుమంతరావు, జిల్లా కోర్టు గవర్నమెంట్ లీడర్ దర్శి అర్జున్, మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు మన్నెం నారాయణరావు, బండి మల్లికార్జున రావు, మాజీ ఎజిపి బొందలపాటి రామకృష్ణ, షేక్ సైదా, కొమ్మినేని మౌళేశ్వరరావు, మండల న్యాయ సేవాధికారి సంస్థ క్లర్క్ శివాని తదితర సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

బ్యాగులు, పుస్తకాలు పంపిణీ

విజయవాడ : సత్యనారాయణపురంలోని ఏకేటిపి ఉన్నత పాఠశాలలో సెంట్రల్ ఎంఎల్ఎ బొండా ఉమామహేశ్వరరావు పుస్తకాలు, బ్యాగులు పంపిణీ చేశారు. పుస్తకాలతో పాటు నోట్ బుక్స్, షు, సాక్సులు, బెల్టు, బ్యాగు మొదలైనవి పంపిణీ చేశారు. శాసనసభ్యులు మాట్లాడుతూ తాము గతంలో తమ ప్రభుత్వం పని చేసినప్పుడు కూడా మీకు ఇదే విధంగా పుస్తకాలు పంపిణీ చేశామని అంతే కాకుండా ఎనిమిదో తరగతి విద్యార్థులకు సైకిల్ పంపిణీ కూడా చేశామని గుర్తు చేశారు. ఈ సంవత్సరం కూడా అవసరమైతే 8వ తరగతి చదువుతున్న బాలికల కోసం మరల సైకిల్ పంపిణీ చేసే కార్యక్రమం చేపడతామని వాగ్దానం చేశారు. పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ శ్రీధర శ్రీనివాసు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంగిశెట్టి శ్రీనివాసరావు, పాఠశాల స్టాఫ్ సెక్రటరీ డాక్టర్ శ్రీనివాసరావు ప్రధానోపాధ్యాయులు ఎంఎల్‌ఎను శాలువాతో సత్కరించారు.

బకాయిలు విడుదల చేయాలి

ప్రజాశక్తి - విస్సన్నపేట : ఉపాధి బకాయిలను వెంటనే విడుదల చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు విస్సంపల్లి నాగరాజు డిమాండ్ చేశారు. విస్సన్నపేటలో ఉపాధి హామీ పని ప్రాంతంలో కూలీలతో ధర్నా నిర్వహిస్తూ ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ఎనిమిది వారాలుగా ఉపాధి హామీ కూలీల డబ్బులు ప్రభుత్వం చెల్లించడం లేదని కావున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ కూలీల బకాయిలను వెంటనే రిలీజ్ చేయాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఉపాధి కూలీలు 50 రోజులుగా ఉపాధి పనికే వస్తున్న కూలీల జీవన భృతి కష్టంగా మారిందని వెంటనే ఉపాధి కూలీల వేతనాలు వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి సంఘ సభ్యులు ఝాన్సీ రమాదేవి విజయలక్ష్మి పాల్గొన్నారు.

బైకిస్ట్‌కు గాయాలు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: ఆటో బైక్‌ను ఢీకొన్న సంఘటనలో బైకిస్ట్‌కు గాయాలైన సంఘటన పట్టణంలోని ఎస్జీఎస్ కళాశాల సమీపంలో శనివారం జరిగింది. సేకరించిన సమాచారం మేరకు జగ్గయ్యపేట పట్టణానికి చెందిన భక్తుల రమేష్ జగ్గయ్యపేట నుండి చిల్లకల్లు వైపు వెళుచుండగా ఎస్‌జిఎస్ కళాశాల సమీపంలో రాంగ్ రూట్‌లో వచ్చిన ఆటో బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రమేష్‌కు గాయాలయ్యాయి. గాయపడిన క్షతగాత్రులను జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స చేయించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం విజయవాడ తరలించారు.

'వాల్టా' చట్టానికి తూట్లు

ప్రజాశక్తి - వీరులపాడు : చౌటపల్లిలో ఐదేళ్లుగా వాల్టా నిబంధనలు ఉల్లంఘిస్తూ స్థానిక వైసిపి నాయకులు చెరువుల్లో అక్రమంగా గ్రావెల్, మట్టితోలకాలు చేశారు. గతంలో స్థానిక ఎంపిపి పాఠశాల ఆవరణలో ఉన్న చెట్లను, ఎస్‌సి శ్మశాన వాటికలో చెట్లను సైతం నరికి అక్రమంగా అమ్ముకున్నారు. ఈ రోజు చెరువు గట్టుపై ఉన్న చెట్లను సైతం నరికి రవాణాకు వీలుగా ట్రాక్టర్‌లో లోడ్ చేశారు. గ్రామస్తుల సమాచారంతో అక్కడకు చేరుకున్న పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, వెల్ఫేర్ అసిస్టెంట్ భాస్కర్ రెడ్డి అక్కడకు చేరుకొని ఫొటోలు సైతం తీశారు. కానీ సదరు అక్రమ రవాణాకు పాల్పడుతున్న వ్యక్తులపై అధికారులు ఫిర్యాదు చేయకపోవడం గమనార్హం.

విత్తన దుకాణాల్లో తనిఖీ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని తిరువూరు ఏడిఏ కెనడి ఇంటర్నల్ స్క్వాడ్‌గా విత్తన దుకాణాలను శనివారం తనిఖీ చేశారు. సత్యపావని ట్రేడర్స్ విత్తన దుకాణంలో విత్తన లైసెన్స్, పిసిలు, బిల్ బుక్ స్టాక్, స్టాక్ రిజిస్టర్‌లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విత్తనాలు ఎమ్మార్పీ కంటే అధిక ధరకు అమ్మిన, లైసెన్స్, బిల్లులు లేకుండా అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

లైసెన్స్ ఉన్న దుకాణాల్లోనే విత్తనాలు కొనుగోలు చేయాలి

ప్రజాశక్తి - వత్సవాయి : లైసెన్స్ ఉన్న దుకాణాల్లోనే విత్తనాలను కొనుగోలు చేయాలని తిరువూరు వ్యవసాయ సహాయ సంచాలకులు బి.కెనడి అన్నారు. మండల కేంద్రమైన వత్సవాయిలో విత్తనాల దుకాణాలను ఆకస్మిక తనిఖీలు చేశారు. ఆయన మాట్లాడుతూ దుకాణంలో గల విత్తనాలు స్టాక్ రిజిస్టర్లు బిల్లులు, పుస్తకాలను, కంపెనీలకు సంబంధించిన అనుమతి పత్రాలు, స్టాక్ ఇన్ వాయిస్‌లు పరిశీలించారు. విత్తనాలు కొనుగోలు చేసిన ప్రతి రైతు తప్పనిసరిగా బిల్లులు తీసుకోవాలని ఎంఆర్‌పి ధర కంటే ఎక్కువ ధరకు అమ్మిన షాపు డీలర్‌పై కఠిన చర్యలు తీసుకుంటామని, లైసెన్సులు రద్దు చేస్తామని హెచ్చరించారు.

సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్ : మంత్రి



మంత్రికి వినతిపత్రం అందిస్తున్న యూనియన్ నాయకులు

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ప్రజల సమస్యలను పరిష్కరించి వారి కళ్ళల్లోని ఆనందాన్ని ఆస్వాదిస్తామని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.స్థానిక నియోజకవర్గ టీడీపి కార్యాల యంలో ఆయన శనివారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. అర్జీదారుల సమస్యలను ఓపిగ్గా ఆలకించిన ఆయన సమస్యల పరిష్కారానికి కషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రతి శనివారం ఉదయం 8 గంటల నుండి ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఆ రోజు ప్రత్యక్షంగా తమ సమస్యలను విన్నవించుకోవచ్చని, మిగతా రోజుల్లో తమ సమస్యలకు పార్టీ కార్యాలయంలో సంప్రదించవచ్చని తెలిపారు. శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రజల నుండి మూడొందలకు పైగా అర్జీలను స్వీకరించామని, ఆయా సమస్యలపై సంబంధిత శాఖాధికారులతో చర్చించి, సమస్య తీవ్రతను బట్టి ప్రాధాన్యత క్రమంలో అర్జీదారుల సమస్యలను పరిష్కరిస్తామన్నారు. అదేవిధంగా రానున్న రోజుల్లో మచిలీపట్నం నగరపాలక సంస్థ పరిధిలోని ప్రతి డివిజన్లో పర్యటిస్తామన్నారు. ఎంతోకాలంగా నగరవాసులను పట్టిపీడిస్తున్న డ్రైనేజీ, పారిశుద్ధ్యం సమస్యలను పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. సూపర్ సిక్స్ పథకాలను దశల వారీగా అమలుపరుస్తూ అర్హులైన లబ్ధిదారులందరికీ అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు బండి రామకష్ణ, మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, కార్పొరేటర్లు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఇసుక క్వారీలు తెరిపించి ఉపాధి కల్పించాలని వినతి

రాష్ట్రంలో ఇసుక క్వారీలు తెరిపించి కార్మికుల ఉపాధిని కాపాడాలని, 1214 మెమోను రద్దు చేయించి భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను పునరుద్ధరించాలని కోరుతూ ఎపి బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సంఘ రాష్ట్ర నాయకులు శనివారం గనులు ,జియాలజీ మరియు ఎక్సైజ్ శాఖ మాత్యులు,కొల్లు రవీంద్ర నిర్వహించిన ప్రజా దర్బార్ లో వినతి పత్రం అందజేశారు. గత వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇసుక క్వారీలు అన్నిటిని నూతన పాలసీ పేరుతో మూసివేసి కార్మికుల ఉపాధిని దెబ్బ కొట్టిందన్నారు. అనేక పోరాటాల ఫలితంగా ఎట్టకేలకు గత ప్రభుత్వం ఇసుక పాలసిని తెచ్చిందని, అందులో అనేక లోపభూపిష్టమైన అంశాలు ఉన్నాయన్నారు. అలాగే బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు ద్వారా అమలవుతున్న సంక్షేమ పథకాలను ఆపేస్తూ మెమో నెంబర్ 1214 జారీ చేసి అప్పటికే అమలవుతున్న సంక్షేమ పథకాలను ఆపేసిందన్నారు. తక్షణమే తమరు జోక్యం చేసుకొని ఇసుక క్వారీలు అన్నిటిని పునరుద్ధరించాలని, కార్మికుల ఉపాధికి ప్రమాదం లేకుండా చూడాలని విజ్ఞప్తి చేసారు. అలాగే మెమో 1214 ని రద్దు చేసి, భవననిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు ద్వారా భవనిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు పునరుద్ధరించాలని కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వి.నరసింహారావు, రాష్ట్ర కార్యదర్శి పిల్లి. నరసింహారావు ఉన్నారు.

సక్రమంగా రేషన్ పంపిణీ చేయాలి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు తెల్ల రేషన్ కార్డు ద్వారా అందిస్తున్న రేషన్ సరుకులను సక్రమంగా అందించాలని తాసిల్దార్ సునీల్ కుమార్ సూచించారు. స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్ద శనివారం మండలంలోని రేషన్ డీలర్లతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జులై ఒకటో తేదీ నుండి రేషన్ సరుకులు లబ్ధిదారులకు అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండలంలోని 22 గ్రామాల్లో తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి నిత్యవసర సరుకులు అందించాలని అన్నారు. ప్రతి డీలరు పంపిణీ సక్రమంగా జరగకపోతే తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ కనకదుర్గ, ఆర్ ఐ షకీలా బేగం తదితరులు పాల్గొన్నారు.

సాయిబాబుకు సత్కారం

ప్రజాశక్తి కోడూరు : లయన్స్ క్లబ్ చైర్మన్ గా కోడూరు గ్రామానికి చెందిన పూతబోయిన సీతారత్న సాయిబాబు 10వ సారి ఎన్నికైన సందర్భంగా కోడూరు మండల టిడిపి జనసేన నాయకులు ఆత్మీయ సత్కరించారు. శుక్రవారం స్థానిక జనసేన పార్టీ కార్యాలయం వద్ద మండల జనసేన పార్టీ అధ్యక్షులు మర్రె గంగయ్య ఆధ్వర్యంలో దుశ్శాలువతో పూలదండలతో సాయిబాబుని సత్కరించి అభినందించారు. కూటమి శ్రేణులు కోట రాంబాబు, కొండవీటి రామకష్ణ, పాలడుగు ఆనందరావు, బడే గాంధీ, కాగిత రామారావు, రంగా పాల్గొన్నారు.

జాబ్‌మేళాలో 70 మందికి ఉద్యోగాలు

ఉద్యోగాలు సాధించిన యువతీయువకులు

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : జిల్లా ఉపాధి కల్పన శాఖ మరియు స్కిల్ డెవలప్మెంట్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు శనివారం మచిలీపట్నంలోని పవిత్ర డిగ్రీ కాలేజ్ లో మెగా జాబ్ మేళా నిర్వహించినట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి దేవరపల్లి. విక్టర్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా విక్టర్ బాబు మాట్లాడుతూ అధిక సంఖ్యలో నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగాలను కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం అధ్వర్యంలో జాబ్ మేళాలను నిర్వహిస్తున్నా మని తెలిపారు. ఈ సదవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. స్కిల్ డెవలప్మెంట్ అధికారి, శ్రీనివాసరావు మాట్లాడుతూ, ఉద్యోగం చిన్నదా, పెద్దదా అన్న అపోహను యువత పెట్టుకోవద్దని, ఉద్యోగం చేసుకుంటూ వెళ్తే అదే ఆ వ్యక్తులను ఉన్నత స్థితికి తీసుకెళ్తుంది అని తెలిపారు.కళాశాల డైరెక్టర్ టి.పఢ్వీ రాజ్ మాట్లాడుతూ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించే ఉద్దేశంతో తమ కళాశాలలో ఇటువంటి జాబ్ మేళాను నిర్వహించినందుకు గాను ఎంప్లాయిమెంట్ డిపార్ట్మెంట్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ అబ్దుల్ సత్తార్ మాట్లా డుతూ, ఇటువంటి ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇటువంటి జాబ్ మేళాలు నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి అని తెలిపారు. ఈ మెగా జాబ్ మేళాలో 16 కంపెనీలలో గల పలు పోస్టులకు ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు తెలిపారు. మొత్తంగా 409 మంది ఇంటర్వ్యూలకు హాజరు కాగా, వారిలో 70 ఎంపికయ్యారని, వారికి ఆఫర్ లెటర్స్ కూడా అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నైపుణ్యాభివద్ధి సంస్థ అధికారి శ్రీనివాసరావు, కళాశాల డైరెక్టర్ పఢ్వీరాజ్, కళాశాల అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ బి.ఏ. స్వామి పాల్గొన్నారు.

కృష్ణావర్సిటీ అభివృద్ధికి విశేష కృషి

- ఉపకులపతి ఆచార్య జి. జ్ఞానమణి

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : ఉపకులపతిగా తాను పదవీ బాధ్యతలు తీసుకున్న నాటినుండి కృష్ణా విశ్వ విద్యాలయం అభివద్ధి కోసం అలుపెరగకుండా పని చేశానని కెయూ ఉపకులపతి ఆచార్య జి జ్ఞానమణి వెల్లడించారు. శనివారం కష్ణా విశ్వవిద్యాలయ సేనేట్ హాలులో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పదకొండున్నర నెలల పదవీ కాలంలో ప్రధాన గేట్ (ఆర్చ్) నిర్మాణం, విశ్వవిద్యాలయ ప్రాంగణం చుట్టూ ప్రహరీ గోడ (కాంపౌండ్ వాల్). నిర్మాణం, సర్వహంగులతో ఆహారశాల (క్యాంటీన్), సకల సౌకర్యాలతో ఫార్మసీ కళాశాల నిర్మాణలు చేపట్టానన్నారు. బాలికల వసతి గహం నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని, క్రీడాప్రాంగనం నిర్మాణానికి కేంద్ర

మాట్లాడుతున్న వీసీ జ్ఞానమణి

క్రీడల శాఖ కు ప్రతిపాదనలు పంపామన్నారు. ప్రముఖ సంస్థలు ద్వారా ప్రాంగణ ఎంపికలు నిర్వహించి రెండు వందల ఎబై మందికి ఉద్యోగాలు ఇప్పించామన్నారు. సిలికాన్ ఆంధ్ర విశ్వవిద్యాలయం తో ఎంఓయూ చేసుకుని ఐదుగురు విద్యార్థులను ఉన్నత చదువులు నిమిత్తం అమెరికాకు పంపేందుకు చర్యలు తీసుకోవడం గర్వంగా ఉందని అన్నారు. ఎన్ ఎస్ ఎస్, ఎన్ సి సి ల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు నిర్వహించడం, ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం, అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడం ద్వారా సేవా కార్యక్రమాలు అమలు చేశామన్నారు. విశ్వవిద్యాలయ సిబ్బంది సహాయ, సహకారాలు వల్లే ఇన్ని కార్యక్రమాలు అమలు చేశామన్నారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కార్యక్రమాల తీరును చూపించారు. నిబంధనలకు అనుగుణంగా కమిటీ లు ఏర్పాటు చేసి అవినీతికి తావులేకుండా వాటి పర్యవేక్షణలో కార్యక్రమాలు అమలు చేశామన్నారు. ఈ సమావేశంలో రిజిస్ట్రార్ ఆచార్య కె శోభన్ బాబు, ఫైనాన్స్ ఆఫీసర్ రతన్, ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ ప్రధాన ఆచార్యులు ఆచార్య ఎన్ ఉష, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ కుమారి, నూజివీడు పిజి స్టడీస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నవీన లావణ్య లత, పలు విభాగాల సమన్వయకర్తలు పాల్గొన్నారు.

ఆరు నెలల్లో టిడ్కో ఇళ్లు అందిస్తాం : ఎంఎల్ఎ

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఉయ్యూరు పట్టణ పరిధిలో టిడ్కో ఇళ్ళ నిర్మాణం ఆరునెలల్లో పూర్తిచేసి లబ్ధిదారులకు అప్పగిస్తామని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అన్నారు. టిడ్కో ఇళ్ల మంజూరు కాని 145 మందికి కట్టిన డిపాజిట్ రూ.28,70,500 చెక్కు ద్వారా నగరపంచాయతీ కార్యాలయం ఆ వరణలో శనివారం ఏర్పాటుచేసిన సమావేంలో బోడె ప్రసాద్ అంజేశారు. ఈసందర్భం గా మాట్లాడుతూ 2019 సంవత్సరంలో టిడ్కో ఇళ్ల లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపి క చేశామని, తరువాత అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం కొందరిని అనర్హులుగా ప్రక టించిందన్నారు. గతప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల టిడ్కో ఇళ్ళ నిర్మాణం పూర్తికాకుండా నిలిచి పోయిందన్నారు. నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత గహనిర్మాణ శాఖ మంత్రి పార్థసారథికి టిడ్కోఇళ్లపై అవగాహన నేపద్యంలో ఆయన సహకారంతో ఇళ్ల నిర్మాణం పూర్తిచేసి అప్పగిస్తామన్నారు. నగరపంచాయతీ చైర్మన్ వల్లభనేని సత్యనారాయణ, తహసిల్దార్ గురుమూర్తి రెడ్డి, టిడ్కో డైరెక్టర్ చిన్నోడు, కమిషనర్ వెం కటేశ్వరరావు పాల్గొన్నారు.

నేడు మాణిక్యాలరావు అభినందన సభ

ప్రజాశక్తి-గన్నవరం : యుటిఎఫ్ నాయకులు, గన్నవరం బాలుర ఉన్నత పాఠశాలలో ఫిజిక్స్ ఉపాధ్యాయుడిగా పనిచేసి ఉద్యోగ విరమణ చేస్తున్న కే. మాణిక్యాలరావు అభినందన మహోత్సవ కార్యక్రమం ఆదివారం రాయనగర్ కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్నట్లు యుటిఎఫ్ నాయకులు గొట్టం వెంకటరవి తెలిపారు.

ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ కె.ఎస్ లక్ష్మణరావు, అతిథులుగా మాజీ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు, విద్యాశాఖ అధికారులు, వివిధ పాఠశాలల ప్రధానో పాధ్యాయులు, యుటిఎఫ్ సంఘ నేతలు పాల్గొంటారని చెప్పారు. యుటిఎఫ్ అభివద్ధి కోసం ఆయన అవిశ్రాంతంగా పనిచేశారు.

మహిళలకు సర్టిఫికెట్లు పంపిణీ

ప్రజాశక్తి-కంకిపాడు : పెనమలూరు మండలం యనమలకుదురు గ్రామంలో వివిఎల్ విజ్ఞాన కేంద్రంలో మలాల యూసఫ్ జాయ్ ఉమెన్ వెల్ఫేర్ ఎడ్యుకేషన్ సొసైటీ, అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) ఆధ్వర్యంలో బ్యూటిషన్ కోర్సు పూర్తి చేసిన మహిళలకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి కృష్ణా జిల్లా కార్యదర్శి షేక్ ఖాసిం మాట్లాడుతూ స్వతంత్రంగా ఆర్థికంగా ఎదగడానికి కోర్స్ చాలా ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మలాల యూసఫ్ జాయ్ ఉమెన్ వెల్ఫేర్ ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు అబ్దుల్ ఇలియాస్, బ్యూటిషన్ టీచర్ ఆయేషా, మహిళా సంఘం నాయకురాలు షేక్ వలీమా మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారం

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ పంచాయతీ పరిధిలోని లంకమ్మ మన్యంలో ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యకు ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ చొరవతో పరిష్కారం లభించింది. లంకమ్మవాన్యం రాజశేఖర్ పురం కాలనీలో బోర్ల ద్వారా పంచాయతి తాగునీటి సరఫరా చేస్తుండగా బోర్లు పూర్తిగా పాడైపోవడంతో రెండు కాలనీలో కొన్ని నెలలుగా తాగునీటి సమస్య ఏర్పడింది. ఈ విషయాన్ని స్థానికులు ఎమ్మెల్యే దష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించిన బుద్ధ ప్రసాద్ ఆర్డబ్ల్యూఎస్ అధికారులను పిలిపించి కొత్త బోర్లకు అంచనాలు వేయించి పంచాయతీ ద్వారా బోర్లు వేయించే కార్యక్రమం చేపట్టారు. కొత్త బోర్ల ద్వారా నీటి నాణ్యతను పరిశీలించారు. రెండు రోజుల్లో కొత్తగా వేసిన బోర్ల కు ప్లాట్ఫారం కట్టి నీటి సరఫరా ప్రారంభిస్తామని అధికారులు బుద్ధ ప్రసాద్ కు తెలిపారు.

పశువులకు టీకాలు

ప్రజాశక్తి - తిరువూరు : లక్ష్మీపురం పాలసీతల కేంద్రం పరిధిలోని వాముకుంట్లలో కృష్ణా మిల్క్ యూనియన్ ఆధ్వర్యంలో శనివారం పశువులకు గాలికుంటు, గురక, జబ్బ, వాపు టీకాలు కార్యక్రమాన్ని మేనేజర్ సాంబశివమూర్తి పాల ఉత్పత్తిదారుల సంఘ అధ్యక్షులు వంగల శేషగిరితో ప్రారంభించారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ పాడి రైతులు పాల ఉత్పత్తిని కాపాడుకోవాలంటే పశువుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలన్నారు. గాలికుంటు, గురక, జబ్బ, వాపు వంటి ముఖ్యమైన వ్యాధుల లక్షణాలు, వాటి వ్యాప్తి, నివారణ, చికిత్స గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ వ్యాధులను సమర్థవంతంగా నియంత్రించాలంటే పశువులకు సకాలంలో (వ్యాక్సినేషన్)టీకాలు వేయించాలని చెప్పారు. గాలికుంటు వైరస్ వ్యాధి కావడంతో ఒక పశువుకు సోకితే గాలి, నీటి, పశువుల మేత ద్వారా నోటి స్రావాలు, ద్రవాల నుంచి వెలువడే వైరస్ మరో పశువుకు వ్యాపిస్తుందన్నారు. ఈ వ్యాధి సోకిన పశువు లకు గర్భస్రావం జరిగి, పాల ఉత్పత్తి క్రమంగా పడిపోతుందని, జంతువులలో అనేక రకాల వ్యాధుల నివారణకు, వాటి సరైన ఆరోగ్యం కోసం, అధిక పాల ఉత్పత్తి, ఆర్థిక అభివృద్ధికి టీకాలు తప్పక చేయించాలని మేనేజర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పశువైద్యులు కష్ణా రెడ్డి, రూట్ సూపర్వైజర్ పి.ప్రసాద్, సంఘ పాలక వర్గ సభ్యులు సత్యనారాయణ, నాగేశ్వరావు, నరసింహారావు, మాధవరావు, శ్రీనివాసరావు, వేతన కార్యదర్శి తిర పతిరావు, సిబ్బంది, పాల ఉత్పత్తిదారులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌లో కేసులు రాజీ

ప్రజాశక్తి తిరువూరు : తిరువూరు కోర్టు ఆవరణలో శనివారం జరిగిన జాతీయ లోక్ అదాలత్‌లో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టుల పరిధిలో మొత్తం 77 కేసులలో కక్షదారులు రాజీ పడినట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వాకదాని లక్ష్మీనారాయణ తెలిపారు. సివిల్ 18, చెక్ బౌన్స్ 11, మనువర్తి 5, గృహహింస ఒకటి, ఐపిసి 34, పిఎల్ సి 8 కేసుల్లో జడ్జి మోతీలాల్ నాయక్ సమక్షంలో కక్షిదారులు రాజీ పడినట్లు చెప్పారు. ఈ లోక్ అదాలత్‌లో న్యాయవాదులు, పోలీసులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ సేవలు ప్రారంభం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలో బస్టాండ్ వద్దగల స్మైల్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో ఆరోగ్యశ్రీ సేవలు ఈ హెచ్ఎస్ సేవలను జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హాస్పటల్ యాజమాన్యం డా: సందీప్, డా: వెంకట్, డా: అవినాష్, రిటైర్డ్ ఉద్యోగులు హాస్పటల్ సిబ్బంది, ఎన్డీఏ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: ఎన్జీరంగా వ్యవసాయ పరిశోధన స్థానం టైం స్కేల్ ఉద్యోగి, సిఐటియు నాయకులు పిట్టల కోటేశ్వరరావు సేవలు వెలకట్టలేనివని ఎన్జీ రంగా వ్యవసాయ పరిశోధన స్థానం టైం స్కేల్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షులు నిరంజన్ కుమార్, మండల వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి కోటా కృష్ణ అన్నారు. మండలంలోని గరికపాడు ఎన్జీరంగా వ్యవసాయ పరిశోధన స్థానంలో శనివారం కోటేశ్వరరావు ఉద్యోగ పదవీ విరమణ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు, తోటి ఉద్యోగులు, బంధువులు కోటేశ్వరరావు దంపతులను పూలమాలలు, బొకేలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నిరంజన్ కుమార్, కోట కృష్ణ మాట్లాడుతూ 33 సంవత్సరాల ఉద్యోగ బాధ్యతలు నిర్వహించి, తోటి కార్మికులకు అండగా ఉండి అనేక ఉద్యమాలు, పోరాటాలలో పాల్గొన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి షేక్ గౌస్ మియా, రైతు సంఘం నాయకులు కాకనబోయిన లింగారావు, దాసరది భాస్కర్, ప్రజా సంఘాల నాయకులు రావెళ్ళ శేషు, వి వి.రాంప్రసాద్, కోటా రవికుమార్, టైం స్కేల్ కార్మికులు పద్మ తదితరులు పాల్గొన్నారు.



వీడ్కోలు సభలో పలువురు నాయకులు, ఉద్యోగులు

సామాజిక ఆరోగ్య కేంద్రం సమస్యలపై వినతి

ప్రజాశక్తి - విస్సన్నపేట : స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో 8 మంది వైద్యులు అవసరం కాగా కేవలం ఆరుగురు మాత్రమే విధి నిర్వహణలో ఉంటున్నారని వారిలో కొంతమంది అలసత్వం వహిస్తున్నారని పలు సమస్యలపై సూపరింటెండెంట్ పావనికి సిపిఎం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ కొందరు రోగులు వారి సమస్యలను తమ దృష్టికి తీసుకొచ్చారని తెలిపారు. రోగుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారని ఆసుపత్రి సిబ్బందికి సమయపాలన లేకుండా పోయిందని, వచ్చిన డాక్టర్ ఎక్కువ సమయం ఆస్పత్రిలో ఉండటం లేదని తెలిపారన్నారు. కొంతమంది రోగులను సామాజిక ఆరోగ్య కేంద్రంలో వైద్యం అందుబాటులో ఉన్నా నూజివీడు, విజయవాడ హాస్పటల్‌కు పంపిస్తున్నట్లు చెప్పారన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రభుత్వం అవగాహన కల్పించి ఆస్పత్రికి వస్తున్న రోగులకు అన్ని రకాల పరీక్షలు నిర్వహించి తగిన వైద్యం అందించాలని గతంలో డెంగ్యూ లాంటి జ్వరాలతో ప్రజలు ఇబ్బందులకు గురయ్యారని

అధికారికి వినతిపత్రం ఇస్తున్న నాయకులు

నాగరాజు అన్నారు. వివిధ వైద్య విభాగాల వైద్యులకు సంబంధించిన గదులను సత్వరమే సిద్ధం చేసి రోగులకు అందుబాటులో ఉండేలా వైద్యులను సమయం ప్రకారం అందుబాటులో ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి మేకల జ్ఞానరత్నం మండల కమిటీ సభ్యులు పులిబల్ల ఏడుకొండలు గద్దల రామకృష్ణ నక్క చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

వాడివేడిగా తిరువూరు కౌన్సిల్ సమావేశం

ప్రజాశక్తి - తిరువూరు : చైర్ పర్సన్ గత్తం కస్తూరిబాయ్ అధ్యక్షతన శనివారం జరిగిన తిరువూరు నగర పంచాయతీ సాధారణ కౌన్సిల్ సమావేశంలో పాలకపక్ష సభ్యులతో పాటు టిడిపి సభ్యులు సమస్యలపై నిలదీశారు. ఒకానొక సందర్భంలో టిడిపి సభ్యులు షేక్ హుస్సేన్, నాల్లా సురేంద్రలకు పాలకపక్ష సభ్యులు పర్సా శ్రీనివాసరావు మధ్య తీవ్ర వాగ్వివాదం జరిగింది. పట్టణంలో మంచినీటి సమస్య జటిలంగా ఉందని వీధిలైట్లు వెలగడం లేదని, చేతిపంపులు పాడైపోయాయని సామాన్లు లేక రిపేర్ చేయట్లేదని టిడిపి సభ్యులతో పాటు వైసీపీకి చెందిన పాలకపక్ష సభ్యులు దారా నీలిమ, మూడు దుర్గారావు, మోదుగు ప్రసాద్, ఆవేద వ్యక్తం చేశారు. రాష్ట్రంలో టిడిపి అధికారంలోకి రావడంతో ఆపార్టీ కౌన్సిలర్లయిన హుసే న్, సురేంద్రలు తిరువూరు పట్టణంలో నెలకొన్న సమస్యలపై గళమెత్తారు. ఈ క్రమంలో వైసిపి సభ్యుడైన పర్సా శ్రీనివాసరావు, చైర్పర్సన్ కస్తూరిబాయిలు వారి ఆరోపణలన్ని

అవాస్తవమని తెలిపారు. ఈ క్రమంలో ఇరుపక్షాల మధ్య మాటలు తీవ్రస్థాయిలో కొనసాగాయి. అధికార టీడీపీ ఎమ్మెల్యేను ఈ సమావేశానికి ఎందుకు ఆహ్వానించలేదని చైర్పర్సన్‌ను హుసేన్, సురేంద్ర ప్రశ్నించారు. కమిషనర్ ప్రత్యేకంగా ఆహ్వానించారని తెలియకుండా మాట్లాడటం సరికాదని చైర్ పర్సన్ సమాధానం చెప్పారు. తన వార్డు పరిధిలోని ఇందిరా కాలనీ మదర్ రోడ్డు ప్రాంతం అధ్వానంగా ఉందని15వ వార్డు కౌన్సిలర్ మోదుగు ప్రసాద్ తెలిపారు. ఎన్నిసార్లు చెప్పినా మీరు పట్టించు కోలేదని చైర్ పర్సన్‌ను పాలక పక్షానికి చెందిన మరో 18 వ వార్డు కౌన్సిలర్ దారా నీలిమ నిలదీశారు. ఈ క్రమంలో చైర్పర్సన్‌తో పాటు వైస్ చైర్మన్ విజయలక్ష్మి మీరు ఏనాడైనా సమావేశానికి వచ్చారా అని ఎదురు ప్రశ్నించడంతో ఆమె సమావేశం నుండి బయటికి వెళ్లిపోయారు.

ఎంఎల్ఎ దృష్టికి పలు సమస్యలు

ప్రజాశక్తి - తిరువూరు : పేదరికం నిర్మూలన జరగాలంటే చదువేనని దానికోసం ప్రతిరోజు నియోజకవర్గంలో ఏదోఒక ప్రభుత్వ పాఠశాలకు వెళ్తానని తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు తెలిపారు. తిరువూరు మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం ఎంపిపి గద్దల భారతి అధ్యక్షతన శనివారం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఎంఎల్ఎ సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యుల నుండి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ లైట్లు పగలు, రాత్రులు వెలుగుతున్నాయని, సంబంధిత రూరల్ ఎఇకి చెబితే నన్నేం చేయమంటారంటున్నారని మండిపడ్డారు. కచ్చా డ్రైనేజీలు లేక మురుగు, వర్షపునీరు రోడ్లపైనే ప్రవహిస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన చదువు అందించేలా చొరవ చూపాలని ఆంజనేయపురం సర్పంచ్ కుటుంబరావు ఎంఎల్ఎను కోరారు. ఎంఎల్ఎ మాట్లాడుతూ నారాయణ, చైతన్య పాఠశాలలో చదివే పదో తరగతి విద్యార్థులకు వచ్చే మార్కులు కంటే ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఒక్క మార్కు తీసుకురావటమే తన లక్ష్యమన్నారు. ఆ దిశగా ప్రభుత్వ పాఠ శాలలో మెరుగైన ఫలితాలు తీసుకురావటమే తన లక్ష్యమన్నారు. ఎనిమిదో తరగతి నుండి విద్యార్థులకు ఐఐటీ ఫౌండేషన్ కల్పిస్తానన్నారు. గ్రామాల్లో బెల్ట్ షాపులు పూర్తిగా నియంత్రించాలని, వాటిని నిర్వహించే వారిపై నాన్ బెయిలబుల్ కేసులు నమోదుచేయాలని ఎక్సైజ్ శాఖ అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, అధికారుల సమన్వయంతో తిరువూరు మండల అభివృద్ధికి పాటుపడతామని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో జడ్పిటిసి ఎర్రమల రామచంద్రారెడ్డి ఎంపిడిఒ నాగేశ్వరావు అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

అభివృద్ధికి కృషి : కొలికపూడి

ప్రజాశక్తి - గంపలగూడెం : ఎన్నికలప్పుడే రాజకీయాలు చేస్తాం, తదుపరి ఐదేళ్లు అభివృద్ధి పనికి పనిచేస్తామని తిరువూరు నియోజకవర్గ శాసనసభ్యులు కె.శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్‌లో ఎంపిపి జి.శ్రీలక్ష్మి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన శ్రీనివాస్ మాట్లాడుతూ నియోజకవర్గంలో తన సేవలు వినియోగించుకోవాలన్నారు. జడ్పిటిసి సభ్యుడు కె.శామ్యూల్ నెమలిలో జడ్పీ ఉన్నత పాఠశాలకు కాంపౌండ్ కావాలని, ఐసిడిఎస్ కేంద్రం శిథిలావస్థకు చేరడంతో పునర్నిర్మాణం చేయాలని కోరారు. స్పందించిన ఎంఎల్ఎ పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. గాదవారిగూడెం సర్పంచ్ చెన్నా శ్రీనివాసరావు మాట్లాడుతూ డ్రైనేజీ, విద్యుత్ దీపాలు ప్రధానంగా పునరుద్ధరించాలని కోరగా, పునరుద్ధరిస్తామన్నారు. ఊటుకూరు గ్రామ సర్పంచ్ బొల్లెపోగు రేణుక పంచాయతీ కార్యదర్శి ఐ.శివ నాగమణి అనేక గ్రామాలకు అధికారి అయినందున ఊటుకూరుకు న్యాయం చేయలేని పరిస్థితులున్నాయని ఫిర్యాదు చేశారు. పది రోజుల్లో ఈ విషయమై చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. గంపలగూడెం సర్పంచ్ కోట పుల్లమ్మ గ్రామంలో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉందని తెలపడంతో సమస్యలు

మాట్లాడుతున్న కొలికపూడి

పరిష్కారానికి అంచనాలు వేద్దామని హామీ ఇచ్చారు. ఈ సమావేశానికి ఎంపీటీసీ సభ్యులు ముందుగా వచ్చి రిజిస్టర్‌లో సంతకాలు చేసి, ఎక్కువ మంది గైర్హాజరవ్వడాన్ని ఎమ్మెల్యే గుర్తించి, ఎంపీపీని మీ సభ్యులంతా ఏరమ్మ అంటూ, శాసనసభ్యులు అడగడం కొసమెరుపు. స్థానిక కేజీబీవీ పాఠశాలను సందర్శించి విద్యార్థుల నుంచి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతిలో రానున్న ఏడాది 575 మార్కులు టార్గెట్గా పెట్టుకోవాలని చెప్పారు. ఇంగ్లీషు మ్యాథ్స్,సైన్స్ ప్రత్యేక ఫ్యాకల్టీని ఏర్పాటు చేసి ఐఐటి ఫౌండేషన్ తరఫున హామీ ఇచ్చారు. పాఠశాల ప్రిన్సిపాల్ మోక్షగుండం వెంకటలక్ష్మి 300 మంది పైగా విద్యార్థులు ఉన్న ఈ పాఠశాలకు డ్రైనేజీ సౌకర్యం కావాలని, పాఠశాల ఆవరణలో విద్యార్థులు చదువుకునేందుకు ఉన్న ప్లాట్‌ఫారాన్ని కాంక్రీట్‌తో పునరుద్ధరించాలని అర్జీ అందజేశారు. రెండు నెలల్లో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - మైలవరం : ఆస్టర్ రమేష్ హాస్పటల్ ఆధ్వర్యంలో మైలవరం పొందుగల రోడ్‌లోని రాజా ఎస్వీఆర్ జి.నరసింహారావు జూనియర్, డిగ్రీ కళాశాలలో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు రమేష్ హాస్పటల్ విజయవాడ వారు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరంలో మెదడు, నరాలు, కీళ్లవాతం, శ్వాసకోశ, ఎముకలు, కీళ్లు, గుండెకు సంబంధించిన వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించడం జరుగుతుందని అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ శిబిరం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు కొనసాగుతుందన్నారు.

వసంతను కలిసిన విఒఎలు

ప్రజాశక్తి - మైలవరం : మైలవరం, జి.కొండూరు మండలాల్లో పనిచేస్తున్న విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్లు (వివోఏలు) గ్రామైక్య సంఘాల సహాయకులు, బుక్‌కీపర్లు, యానిమేటర్లు శనివారం మైలవరం శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాదను శనివారం గొల్లపూడిలోని ఆయన కార్యాలయంలో కలిసి అభినందనలు తెలిపి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేస్తూ ప్రభుత్వ లక్ష్యాలను సాధించాలని సూచించారు.

విఒఎలను తొలగించొద్దని వినతి

ప్రజాశక్తి - వీరులపాడు : మండలంలో వివిధ గ్రామాల్లో విఒఎ ఉద్యోగుల తొలగింపుపై జుజ్జూరు గ్రామానికి చెందిన శ్రీలక్ష్మి గ్రామ సమైక్య విఒఎ 13 సంవత్సరాల నుండి పనిచేస్తున్న విఒఎ రాజకీయ కారణాలతో తొలగించడంతో షేక్ చాంద్ బేగం సమాచార చట్ట ప్రకారం ఏ కారణాలతో తొలగించారని తెలపాలని కోరుతూ ఎపిఎంకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి చాట్ల రవి పాల్గొని మాట్లాడుతూ చిరు ఉద్యోగులని రాజకీయ కారణాలతో తొలగించడం సరైన పద్ధతి కాదని గత ప్రభుత్వం చేసిన చర్యలు ఈ ప్రభుత్వం కొనసాగిస్తుందని చిరు ఉద్యోగులందరికీ విధులకు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

57 కేసులు పరిష్కారం

ప్రజాశక్తి - మైలవరం : జాతీయ న్యాయ సేవాధికార సంస్థ పిలుపుమేరకు శనివారం మైలవరం మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో 57 కేసులు పరిష్కారమైనట్లు మైలవరం జూనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ శివ పార్వతి తెలిపారు. రాజీ పడటానికి అవకాశం ఉన్న సివిల్, క్రిమినల్, మనోవర్తి, బ్యాంకు కేసులు రాజి చేసుకుని సమయం డబ్బు ఆదా చేసుకున్నా కక్షిదారులను అభినందించారు. మైలవరం బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఎడి.ప్రసాద్, వీటి కిషోర్ సీనియర్ న్యాయవాదులు, మైలవరం సర్కిల్ పరిధిలోని ఎస్సైలు పోలీసులు, కక్షిదారులు పాల్గొన్నారు.

కంప్యూటర్ ఆపరేటర్ల సమస్యలపై వినతి

ప్రజాశక్తి - మైలవరం : గ్రామపంచాయతీ కార్యాలయాల్లో పనిచేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్లు సమస్యలను పరిష్కరించాలని నియోజకవర్గంలోని కంప్యూటర్ ఆపరేటర్లు శనివారం స్థానిక శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్‌కు గొల్లపూడిలోని ఆయన కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. 15 సంవత్సరాలుగా పనిచేస్తున్నామని టైం స్కేల్ వర్తింపజేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని తమ సమస్యలను సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ కంప్యూటర్ ఆపరేటర్లు ప్రమీల, గోపాలకృష్ణ, వెంకటేశ్వరరావు, ఆపరేటర్లు పాల్గొన్నారు.

5న గాంధీక్షేత్రంలో జాబ్‌మేళా : మండలి

ప్రజాశక్తి-అవనిగడ్డ : అంజనాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జూలై 5వ తేదీన అవనిగడ్డ గాంధీ క్షేత్రంలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ తనయుడు మండలి వెంకట్ రామ్ తెలిపారు. శనివారం అంజనీ ఫౌండేషన్ చైర్మన్ నవీన్.. ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్, వెంకట్ రామ్ ను కలసి జాబ్ మేళాకు సంబంధించి అదే విధంగా భవిష్యత్తులో ఫౌండేషన్ ద్వారా చేపట్టబోయే కార్యక్రమాలకు సంబంధించి చర్చించారు. ఈ సందర్భంగా వెంకట్రామ్ మాట్లాడుతూ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే తమ లక్ష్యం అన్నారు. రామచంద్రపురం గ్రామానికి చెందిన అంజనాస్ ఫౌండేషన్ చైర్మన్ బచ్చు నవీన్ ఆధ్వర్యంలో ఈ జాబ్ మేళా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ సూచనల మేరకు అవనిగడ్డ నియోజకవర్గంలో యువతకు తమ వంతు సహకారంగా ప్రత్యేక వెబ్సైట్ నిర్వహించి జాబ్ మేళాలు నిర్వహించాలని ఆలోచనలో తాము ఉన్న నేపథ్యంలో అంజన ఫౌండేషన్ చైర్మన్ నవీన్ ముందుకు వచ్చి జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రకటించడం శుభ పరిణామం అన్నారు. 5వ తేదీన గాంధీ క్షేత్రంలో జరిగే జాబ్ మేళా లో పదవ తరగతి ఇంటర్ పాలిటెక్నిక్ డిగ్రీ బీటెక్ చదువుకున్న విద్యార్థుల కు టాటా కమ్యూనికేషన్ తదితర కంపెనీలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు కార్యక్రమంలో పాల్గొన్న నవీన్ మాట్లాడుతూ యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఉద్దేశంతో ఈ జాబ్ మేళా చేపట్టినట్లు తెలిపారు త్వరలో సమగ్ర వివరాలతో కరపత్ర రూపంలో విడుదల చేస్తామన్నారు జాబ్ మేళా నిర్వహణకు అడిగిన వెంటనే సహకారం అందించేందుకు ముందుకు వచ్చిన ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్కు యువ నాయకులు వెంకట్రాముకు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు బచ్చు వెంకట్నాథ్ శ్రీరామ వెల్ఫేర్ సొసైటీ నిర్వాహకులు తోట శ్యామ్ కిషోర్ నాయుడు బచ్చు శ్రీనివాసరావు పాల్గొన్నారు

మండలి బుద్ధప్రసాద్‌తో అంజనీ ఫౌండేషన్ చైర్మన్ నవీన్

డిఎస్ మృతికి సంతాపం

ప్రజాశక్తి-చల్లపల్లి : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ పిసిసి అధ్యక్షులు మాజీ మంత్రి ధర్మపురి శ్రీనివాస్ మతి పార్టీకి తీరనిలోటని చల్లపల్లి మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు పంచాయతీ బోర్డు సభ్యులు మీర్ రిజ్వాన్ అన్నారు. డిఎస్ మృతిపట్ల సంతాపం తెలిపిన వారిలో కాంగ్రెస్ నాయకులు కొండేటి భాస్కరరావు, జగ్గవరపు బాబురావు, తలతోటి సాల్మన్ రాజు తదితరులు ఉన్నారు. ప్రజాశక్తి-అవనిగడ్డ : ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి పిసిసి అధ్యక్షులు డి శ్రీనివాస్ మతి పట్ల ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ సంతాపం తెలిపారు. శనివారం ఆయన మరణ వార్త విన్న బుద్ధ ప్రసాద్ శ్రీనివాస్‌తో ఉన్న ఆత్మీయ అనుబంధం గురించి విలేకరులకు తెలిపారు. రాజకీయాలలో తనకు వెన్నుదన్నుగా నిలిచారని జిల్లా ఇన్చార్జి మంత్రిగా జిల్లా అభివద్ధికి దోహదపడ్డారన్నారు.

మౌలిక సదుపాయాలు కల్పించాలి

ప్రజాశక్తి-పెడన : పురపాలక పరిధిలోని ప్రజలకు కనీసం తాగునీరు కూడా అందించలేని దౌర్భాగ్య పరిస్థితుల్లో ఉన్నామని మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కటకం ప్రసాద్ అన్నారు. గత 11 నెలలుగా పట్టణాన్ని అభివద్ధి, మౌలిక సౌకర్యాలు కూడా కల్పించలేక పోతున్నామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ హాల్లో మున్సిపల్ చైర్ పర్సన్ కటకం నాగకుమారి అధ్యక్షతన సాధారణ సమావేశం నిర్వహించారు. ఇరవై ఒక్క అంశాలతో అజెండాను కౌన్సిల్ సభ్యులు ముందు ఉంచారు. వీటిల్లోని 05,06, 18, 20 అంశాలపై 12వ వార్డ్ కౌన్సిలర్ మట్ట శివ పావని అభ్యంతర వ్యక్తం చేశారు. 05 అంశం ఏటీఎం కేంద్రం ఏర్పాటుకు కేటాయించే స్థలం పంచాయతీరాజ్ శాఖకు చెందినదని దానిని మున్సిపల్ అధికారులు కౌన్సిలర్లు అజెండాలో ఈ అంశం పెట్టడం పట్ల కమిషనర్ బి వెంకట రామయ్యపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 06 అంశంలో పొందుపరిచిన సచివాలయాల అద్దె పెంపు, అలాగే వాటిని మరో మూడు సంవత్సరాలు పాటు అక్కడే కొనసాగించేందుకు పొందుపరిచిన ఈ అంశంపై పావని అభ్యంతరం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వాటిని వేరే ప్రాంతాలకు తరలించే దిశగా ఆలోచిస్తుందన్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రి ఈ మేరకు జీవోను కూడా విడుదల చేయనున్నట్లు ప్రకటించారన్నారు. ఈ విషయంపై ఇప్పటికే స్థానిక శాసన సభ్యుడు కాగిత కష్ణ ప్రసాద్ దష్టికి తీసుకెళ్లామన్నారు. ఇలాంటిది ప్రభుత్వం ఏర్పడి పక్షం రోజులు కూడా గడవక ముందే మూడేళ్లపాటు కొనసాగించే దిశగా అంశాన్ని రూపొందించడం పై నిప్పులు చెరిగారు. అంతేకాకుండా 18 అంశం ఔట్సోర్సింగ్ ఉద్యోగులను వేరే శాఖకు బదిలీ చేసే విషయంలోనూ అలాగే 20వ అంశం నూతనంగా ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులను తీసుకునే విషయంలోనూ స్థానిక శాసనసభ్యులు అనుమతులు లేనిదే వీటిని పొందుపరచడం పట్ల తీవ్ర అసంతప్తి వ్యక్తం చేశారు. వీటన్నిటిపైన తోటి కౌన్సిల్ సభ్యులే అభివద్ధి కట్టుబడుతున్నారంటూ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కటకం ప్రసాద్, శివ పావనిల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది.

రైతు భరోసాల్లో అవకతవకలపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-పెడన : మండల పరిధిలోని బల్లిపర్రు, పెడన అర్బన్ రైతు భరోసా కేంద్రాల్లో జరిగిన అవకతవకలను వెంటనే విచారణ జరిపి సదరు అధికారులపై చర్యలు తీసుకోవాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. శనివారం మండల పరిధిలోని తోట మూల, కట్లపల్లి, సింగరాయపాలెం అలాగే బందరు మండలంలోని బుద్దాలపాలెం గ్రామాలలో రైతు సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కొందరు రైతులు గ తేడాది డిసెంబర్‌లో కురిసిన మించింగ్ వర్షాలు ప్రభావంతో నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారం నేటికీ అందలేదన్న విషయాన్ని ఆయన దష్టికి తీసుకు వచ్చారు. దీనిపై నాగేశ్వరావు మాట్లాడుతూ బల్లిపర్రు, పెడన అర్బన్ రైతు భరోసా కేంద్రాల్లో జరిగిన అవకతవకలపై పూర్తిస్థాయిలో త్వరలోనే విచారించి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభ సమయంలో ప్రభుత్వం రైతులకు వెన్నుదన్నుగా నిలిచి రుణాలు కల్పించాల్సింది పోయి నష్టపరిహారాన్ని నేటికీ అందించకపోవడం దురదర్శకరం అన్నారు. త్వరలోనే ప్రజా సొమ్మును రికవరీ చేసి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకొలేని పక్షంలో రైతులతో పెడన వ్యవసాయ కార్యాలయం వద్ద ధర్నాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ప్రస్తుతం రైతులు నారుమడులు, వేద చల్లి పద్ధతులలో విత్తనాలు చల్లారన్నారు. 20 రోజులు కావస్తున్న నేటికీ వ్యవసాయానికి సాగునీరు విడుదల చేయలేదన్నారు. ఇదిలాగే మరికొన్ని రోజులు సాగితే త్వరలోనే రాస్తారోకోలు, నిరసనలు వ్యక్తం చేస్తామని ప్రకటించారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో రైతులు మాగంటి ప్రసాద్, కొక్కు రామాంజనేయులు, వరుదు కరుణాకర్, వరుదు నేతాజీ, వరుదు దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

సభ్యత్వం నిర్వహిస్తున్న జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు

ధర్నా చేస్తున్న దృశ్యం

టిడ్కో లబ్ధిదారుల ధర్నా

ప్రజాశక్తి-గుడివాడరూరల్ : టిడ్కో లబ్ధిదారులకు బ్యాంకులు నోటీసులు ఆపాలని కోరుతూ టిడ్కోకాలనీలో సి 96 బ్లాక్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన ధర్నాలో అభివద్ధి కమిటీ కార్యదర్శి, సిపిఎం పట్టణ కమిటీ సభ్యురాలు బసవ అరుణ మాట్లాడుతూ అధికార పార్టీ లబ్ధిదారులకు ఇచ్చిన రుణమాఫీ హామీని నిలబెట్టుకోవాలని కోరారు. అదేవిధంగా మౌలిక సదుపాయాలు అభివద్ధి చేయాలని డిమాండ్ చేశారు. సెల్ఫోన్ సిగ్నల్స్ రాక కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెయ్యి మంది పట్టే కళ్యాణ మండపం, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడ్కో కాలనీ అభివద్ధి కమిటీ అధ్యక్షురాలు రంగుల సంగమ్మ, ఉపాధ్యక్షురాలు దుర్గ, సహాయ కార్యదర్శి గౌస్ సయ్యద్ నూరినిసా తదితరులు పాల్గొన్నారు.

బందరును సుందర నగరంగా తీర్చిదిద్దుతాం : కలెక్టర్

ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ : మచిలీపట్నం నగరాన్ని స్వచ్ఛ సుందర నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రజలందరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ విజ్ఞప్తి చేశారు. కలెక్టర్ శనివారం ఉదయం నగరపాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్, వివిధ విభాగాల అధికారులతో సమావేశం నిర్వహించి నగరంలో శానిటేషన్, తాగునీటి సరఫరా, పన్నుల వసూళ్లు, నగర పాలక సంస్థ ఆదాయ వ్యయాలపై సమీక్షించారు. నగరంలో ఇంటింటి చెత్త సేకరణ గురించి కలెక్టర్ ఆరా తీశారు. వాహనాల ద్వారా చెత్త సేకరణ రెగ్యులర్గా జరగా లన్నారు. శానిటేషన్ సిబ్బంది డివిజన్ల వారీగా ఎంతమంది ఉన్నారని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆస్తి పన్ను, నీటి పన్ను వసూళ్ల సంబంధించి పెద్ద మొత్తంలో బకాయిలు పడిన వారి నుండి వసూళ్లకు ప్రాధాన్యత నివ్వాలని అధికారుల ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్థానిక కోనేరు సెంటర్ సందర్శించి డస్ట్ బిన్ వద్ద పరిస్థితి పరిశీలించారు. పండ్ల వర్తక వ్యాపారులతో మాట్లాడి, నగర పౌరులను కలిసి శానిటేషన్ చెత్త సేకరణ గురించి ఆరా తీశారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వర్తకులు షాపులు మూసే సమయంలో వారి నుండి చెత్త సేకరించాలని సిబ్బందిని ఆదేశించారు. పగలు, రాత్రుళ్ళు నగరంలో రోడ్లపై పశువుల సంచారం ఎక్కువగా ఉంటున్నదని కొంతమంది పౌరులు కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కోనేరు సెంటర్లో మైక్‌లో మాట్లాడుతూ స్వచ్ఛ సుందర నగరంగా మచిలీపట్నం నగరాన్ని తీర్చిదిద్దేందుకు ప్రజలందరూ సహకరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

త్వరలో గుడివాడ ప్రజలకు తాగునీరందిస్తాం : ఎంఎల్ఎ

ప్రజాశక్తి-గుడివాడ : వచ్చే వార్షిక సంవత్సరానికల్లా గుడివాడ ప్రజలకు ట్యాంకర్లతో పని లేకుండా సురక్షిత తాగునీరు అందిస్తామని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. శనివారం గుడివాడ పట్టణం పెద ఎరుకుపాడులోని పురపాలక సంఘ హెడ్ వాటర్ వర్క్సులో అధికార యంత్రాంగంతో కలిసి పర్యటించారు. ముందుగా వాటర్ వర్క్సులోని 11 ఎం.ఎల్.డి. ప్లాంట్, క్లియర్ వాటర్ ఛాంబర్స్, ఫిల్టర్ బెడ్లు, కెమికల్ ల్యాబ్‌లను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా పంపు హౌస్ , ఇంజిన్స్ వాటి పనితీరును అధికారులు ఎమ్మెల్యే రాముకు వివరించారు. అనంతరం కోటిన్నర నిధులతో నిర్మితమవుతున్న 12ఎం.ఎల్.డి ట్రీట్మెంట్ ప్లాంట్ నిర్మాణ పనులు, పాత చెరువుకు గండి పడిన ప్రాంతాన్ని పరిశీలించారు. 12ఎం.ఎల్.డి ప్లాంట్ నిర్మాణ పనులు ఆలస్యం, పాత చెరువు గండి, ఇతర సమస్యలపై గ్రీన్ ఛానల్ ఎండి రాజశేఖర్ తో ఎమ్మెల్యే ఫోన్లో మాట్లాడారు. పురపాలక శాఖ మంత్రితో తాను వ్యక్తిగతంగా మాట్లాడతానని, ప్రజల నీటి సమస్యలను దష్టిలో ఉంచుకొని గుడివాడలోని వాటర్ వర్క్స్ సమస్యల పరిష్కారానికి వేగవంతంగా చర్యలు తీసుకోవాలని గ్రీన్ ఛానల్ ఎండికు చెప్పారు. ఈ పర్యటనలో మున్సిపల్ కమిషనర్ జి.బాలసుబ్రమణ్యం, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీలో ఇబ్బంది పెట్టొద్దు : మంత్రి

ప్రజాశక్తి కలక్టరేట్ (కష్ణా) : పింఛన్ల పంపిణీ పుణ్య కార్యక్రమం అని, సమాజ శ్రేయస్సు కోసం పనిచేయాలని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అధికారులకు సూచించారు. శనివారం స్థానిక జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాల్లో అధికారులు, సచివాలయ ఉద్యోగులకు పింఛన్ పంపిణీపై నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా - పింఛన్ అవగాహన సదస్సు కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జూలై ఒకటవ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా పంపిణీ చేయనున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వానికి ఎంతో ప్రతిష్టాత్మకం అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రూ.3 వేల నుంచి రూ.4 వేల వరకు పెంచిన పింఛను జూలై 1న అందిస్తున్నామని, దీనికి అదనంగా ఏప్రిల్, మే, జూన్ మూడు నెలలకు పెంచిన రూ.3 వేలను కలుపుకొని మొత్తం రూ.7 వేలు ఆ రోజున లబ్ధిదారులకు అందిస్తున్నామన్నారు. జిల్లాలో 2,42,321 మంది లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేయాల్సి ఉండగా, వారిలో మచిలీపట్నం నియోజకవర్గానికి సంబంధించి 31,068 మంది లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేయాల్సి ఉందన్నారు.గతంలో నియోజకవర్గంలో రూ.9.31 కోట్లు పంపిణీ చేయగా, ప్రస్తుతం పెంచిన పింఛను మొత్తం రూ.21 కోట్లకు పైగా పంపిణీ చేయవలసి ఉందన్నారు. సక్రమంగా పంపిణీ చేసి లబ్ధిదారుల దీవెనలు పొందాలన్నారు. పింఛను పంపిణీ ఉదయం 6 గంటలకే ప్రారంభమవుతుందని, పంపిణీ సమయంలో వేలిముద్ర, ఐరిస్, ఫేస్ రికగ్నిషన్ వంటి విధానాలతో పంపిణీ చేయాలని, అవి పనిచేయని క్రమంలో ఇబ్బంది పెట్టకుండా పేర్లు నమోదు చేసుకొని లబ్ధిదారులకు పింఛను అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు బండి రామకష్ణ, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ మోటమర్రి బాబా ప్రసాద్, మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్ పర్సన్ గొర్రెపాటి గోపీచంద్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోపు సత్యం, మాజీ జడ్పీటీసీ లంకె నారాయణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మంత్రి కొల్లు రవీంద్ర

నేడు నీజెన్ డయాగ్నోస్టిక్స్ ప్రారంభం

మాట్లాడుతున్న డాక్టర్‌రామ్ ప్రకాష్

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : మహా నగరాలకు ధీటుగా, అత్యున్నత శ్రేణి డయాగ్నోస్టిక్ సేవలు అందించేందుకు నీజెన్ డయాగ్నోస్టిక్స్ రూపుదిద్దుకుంది. ఏపీలో మొట్టమొదటి అత్యాధునిక రిఫరల్ ల్యాబ్ నీజెన్ ప్రత్యేకతల్లో ఒకటిగా చెప్పుకోవచ్చు. నీజెన్‌లోని డయాగ్నోస్టిక్స్ స్పెషలిటీ ల్యాబ్స్, జినోమిక్స్.. రాష్ట్ర వైద్య రంగంలో నూతన అధ్యాయాన్ని ఆవిష్కరించనున్నాయి. ఈ నెల 30వ తేదీ ఆదివారం ప్రకాశం రోడ్డులో నీజెన్ డయాగ్నోస్టిక్స్ ప్రారంభోత్సవం జరుగుతుందని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రామ్ ప్రకాష్ తెలియజేశారు. స్థానిక గ్రాండ్ విజయవాడ హోటల్లో శనివారం జరిగిన మీడియా సమావేశంలో, నీజెన్ డయాగ్నోస్టిక్స్ విశిష్టతలను ఆయన వివరించారు. వ్యాధి నిర్ధారణ పరీక్షల ఫలితాల కోసం రోజుల తరబడి వేచిచూడాల్సిన అవసరం లేకుండా, మహా నగరాల్లోని డయాగ్నోస్టిక్ కేంద్రాలకు ధీటుగా అత్యాధునిక సాధనా సంపత్తి, నిష్ణాతులైన శాస్త్రవేత్తలు, పరిశోధకులు, క్లినికల్ బందాలతో నీజెన్‌ను తీర్చిదిద్దామని చెప్పారు. నమూనాలు తీసుకున్న 24 గంటల వ్యవధిలోనే అన్ని రకాల టెస్టు రిపోర్టులను అందజేస్తామని తెలిపారు.జినోమిక్స్ పరీక్షల ద్వారా పేషెంటుకు అనుకూలమైన ఔషధాలను మాత్రమే సూచించే అవకాశం వైద్యులకు లభిస్తుందని, తద్వారా ఔషధాల దుష్ప్రభావాలకు లోనవ్వకుండా పేషెంట్లకు రక్షణ లభిస్తుందని వివరించారు. అన్ని పరీక్షలకు కచ్చితమైన ఫలితాలు, సమగ్ర రోగ నిర్ధారణ సేవలకు చిరునామాగా నీజెన్ నిలుస్తుందని డాక్టర్ రామ్ ప్రకాష్ విశ్వాసం వ్యక్తం చేశారు. నీజెన్ డయాగ్నోస్టిక్స్‌లో జెనెటిక్స్, జినోమిక్స్, ఫార్మాకోజినోమిక్స్, మైక్రో బయాలజీ, మాలిక్యులర్ బయాలజీ, రేడియాలజీ, బయో కెమిస్ట్రీ, పాథాలజీ, హెమటాలజీ ఫ్లోసైటోమెట్రీ, ఇమ్యునాలజీ, యాంటీ నేటల్, ప్రీ నేటల్, న్యూబోర్న్ స్క్రీన్ తదితర రెండు వేల రకాలకు పైగా పరీక్షలు అందిబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ ఆదివారం ఉదయం 9 గంటలకు నీజెన్ ప్రారంభోత్సవం జరుగుతుందని.. పవర్ మెక్ ప్రాజెక్ట్ సీఎండీ సజ్జా కిషోర్ బాబు, రెయిన్ బో హాస్పిటల్స్ సీఎండీ రమేష్ కంచర్ల నీజెన్ డయాగ్నోస్టిక్స్‌ను లాంఛనంగా ప్రారంభిస్తారని డాక్టర్ రామ్ ప్రకాష్ ప్రకటించారు. ఈ సమావేశంలో వ్యాధి నిర్ధారణ సాధనా సంపత్తిని అందించే పలు అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు నీజెన్ నిర్వాహకులకు అభినందనలు తెలియజేశారు.

ముంపు సమస్య తప్పేనా..!

ప్రజాశక్తి - విజయవాడ : అధ్వానంగా తయారైన డ్రైనేజీ వ్యవస్థ వల్ల చిన్నపాటి వర్షాలకే రోడ్లన్నీ జలమయమయ్యి, వీధులన్నీ తటాకాలుగా దర్శనమిస్తున్నాయి. ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న తరుణంలో ...మరో సారి స్టామ్ వాటర్ డ్రైనేజీ వ్యవస్థ (వర్షపునీటి కాలువలు) అవసరం, దాని ప్రాధాన్యత తెరమీదకొచ్చింది. తమ హయాంలో ప్రారంభించి, మధ్యలోనే ఆగిపోయిన స్టామ్ వాటర్ డ్రైనేజీ వ్యవస్థను పూర్తి చేయడం తమ ధ్యేయమని ఇటీవల నూతనంగా ఎన్నికయిన టిడిపి ఎమ్మెల్యేలు, స్థానిక ఆపార్టీ కార్పొరేటర్లు ఎన్నికల సమయంలో, ఆ తరువాత పలు సందర్భాల్లో వ్యక్తం చేస్తూ వస్తున్నారు. అయితే ఈ క్రమంలో ప్రభుత్వం వద్దనే నిలిచిపోయిన రూ.289 కోట్ల నిధులను రప్పించి, ఈ పథకాన్ని ఎంత వరకు పూర్తి చేయిస్తారో... స్థానిక ప్రజాప్రతినిధుల, రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధిపై ఆధారపడి ఉంది. విజయవాడ కౌన్సిల్‌లో మూడేళ్ల పాలనను ముగించుకున్న వైసిపి పాలనా కాలంలో పైసా నిధులు మంజూరు చేయడం కానీ, ఒక్క అడుగు ముందుకు వేయించిన పరిస్థితి గానీ లేదు. పథకాన్ని పూర్తిగా పడకేయించి, చివరకు ఈ స్కీమ్‌కు సంబంధించిన రూ.289 కోట్లు నిధులను దారి మళ్లించింది. స్కీమ్‌ను పూర్తి చేయాలని స్థానిక వైసిపి కౌన్సిల్ కానీ, దాని ప్రభుత్వం పాలనలో నగరానికి చెందిన ఏ ఒక్క ప్రజాప్రతినిధి, కౌన్సిల్‌లోని ఆపార్టీ పాలకవర్గం, పార్టీ నేతలు రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి నిధులు తెప్పించిన పరిస్థితి కూడా లేదు. ఫలితంగా అర్థాంతరంగా ఆగిపోయిన ఈ స్కీమ్‌తో గడిచిన ఈ ఐదేళ్ల కాలంలో ప్రజల అవస్థలు వర్ణనాతీతం. 2017లో ప్రారంభమైన స్టామ్ వాటర్ డ్రైనేజీ స్కీమ్ రూ.461 కోట్ల కేంద్ర ప్రభుత్వం నిధులతో ఆనాడు రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం, స్థానికంగా ఆ పార్టీ కౌన్సిల్‌లో అధికారంలో ఉన్న కాలంలోనే ఈ పనులు ప్రారంభమయ్యాయి. స్కీమ్ ప్రారంభం తొలుత 2019 నాటికి పూర్తి చేయాలని ఆనాటి టిడిపి లక్ష్యం నిర్దేశించింది. కానీ ఇప్పటికీ ఏడు సంవత్సరాలు గడుస్తున్నా... క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే సగం కూడా పూర్తి కాలేదని తెలుస్తుంది. కానీ ప్రజారోగ్య

వీక్షణం

సాంకేతికశాఖ అధికారులు మాత్రం సుమారు 60 శాతం వరకు పూర్తి అయినట్లు వారు వివరిస్తున్నా, జరిగిన పనుల తీరు, దాని దుస్థితి, ఆచరణలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిశీలిస్తే ఈ నగరానికి వరమేమో కానీ...ఒక శాపంగా తయారయిందని నగర ప్రజలు, రాజకీయపక్షాలు, పౌర వేదికలు ధ్వజమెత్తుతున్నాయి.

నగర వ్యాప్తంగా 142 కిలోమీటర్ల మేజర్ డ్రైయిన్లు, మరో 301 కిలోమీటర్ల మైనర్ డ్రైయిన్ల నిర్మాణాన్ని చేపట్టాలి. మొత్తంగా 443 కిలోమీటర్ల పొడవున డ్రైయిన్ల నిర్మాణం చేపట్టాలని స్కీమ్ లక్ష్యం కాగా, 253 కిలోమీటర్ల మేర మేజర్, మైనర్ డ్రైయిన్ల నిర్మాణం 2021 నాటికి పూర్తి అయినట్లు (60 శాతం) ప్రజారోగ్యసాంకేతికశాఖ అధికారులు వివరిస్తున్నారు. పని పూర్తయిన ఈ వివరాలు కూడా గత నాలుగేళ్ల నాటివి. ఆనాటి నుంచి ఇప్పటి వరకు ఒక్క పైసా పని కూడా జరగలేదు. రూ. 25 కోట్ల మేర చేసిన వర్క్సుకు పెండింగ్ బకాయి బిల్లులు నేటికీ ఎల్ అండ్ టి కంపెనీకి చెల్లించలేదని తెలుస్తుంది. చివరకు ఈ కంపెనీ అకౌంట్‌ను కూడా గత వైసిపి ప్రభుత్వం ప్రభుత్వం హెడ్ నుంచి తొలగించినట్లు తెలిసింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎటువంటి ప్రోత్సాహం, సహకారం లేకపోవడంతో చేసేది లేక ఎల్ అండ్‌టి కంపెనీ మధ్యలోనే పనులు నిలుపుదల చేసి వెళ్లిపోయింది. నిధుల సమస్యతో పాటు అనేక అడ్డంకులు నేటికీ పరిష్కారం కాలేదు. డ్రైయిన్లు నిర్మాణం చేయాల్సిన రూట్లలో 133 చోట్ల విద్యుత్ పోల్స్, 41 ట్రాన్స్‌ఫారమ్స్ అడ్డంకిగా ఉన్నాయి. పలుచోట్ల కల్వర్టులు కూడా తొలగించాల్సి ఉంది. ఇప్పటికే డ్రైయిన్ల నిర్మాణాలు జరిగిన డివిజన్లలో 290 చోట్ల గ్యాప్స్‌ను భర్తీ చేయాల్సి ఉంది. పలు కోర్టుకేసులున్నాయి. అస్తవ్యస్తంగా తయారయిన డ్రైయినేజి వ్యవస్థను బాగు చేయించే దానిలో భాగంగా మిగిలిన స్టామ్ వాటర్ డ్రైయినేజీ స్కీమ్ పనులను సత్వరమే ప్రారంభించి, నిధులను విడుదల చేయించి, నీటి ముంపు నివారణ నుంచి నగర ప్రజలను కాపాడాలని నగర ప్రజలు కోరుతున్నారు.

- రాజు

మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్‌లో 'నువ' కలెక్షన్స్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అతి పెద్ద జ్యువెలరీ రిటైలర్‌గా ప్రఖ్యాతిగాంచిన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ 'నువ' పేరుతో తమ సరికొత్త వజ్రాభరణాల సేకరణను ఆవిష్కరించారు. విజయవాడ బందరు రోడ్ షోరూంలో వినియోగదారులు, షోరూం సిబ్బంది ఆధ్వర్యంలో శనివారం అవిష్కరించారు. ఈ సందర్భంగా తేజప్రియ మాట్లాడుతూ ప్రకృతి ప్రసాదించిన సంక్లిష్టమైన ఆకతులు, అలలు, వివిధ రూపాలు, మడతలు, అల్లికల నుండి ప్రేరణ పొంది, విలాసవంతమైన వజ్రాభరణాలుగా ఆద్భుతంగా రూపొందించబడిన ఒక వేడుక ఈ 'నువ' సేకరణ అని అన్నారు. గత పది సంవత్సరాలుగా ఈ షోరూంకు వస్తున్నట్లు తెలిపారు. యువతులకు అభిరుచికి తగ్గట్టుగా 'నువ' కలక్షన్స్ ఉన్నాయన్నారు. అనంతరం మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూం టీం సెల్స్ మేనేజర్ కాశీమ్ మాట్లాడుతూ "ప్రకృతి, మహిళల అలుపెరగని స్ఫూర్తి ఈ రెండింటినీ వేడుకగా జరుపుకునే 'నువ' సేకరణ పరిచయం చేయడం తమకు చాలా గర్వంగా ఉందన్నారు. ఈ సేకరణలోని ప్రతి భాగం అపారమైన శ్రద్ధ, ఖచ్చితత్వంతో రూపొందించబడిందని తెలిపారు. ఇది ప్రకృతి యొక్క క్లిష్టమైన అందాన్ని, మహిళల మనోభావాలను ప్రతిబింబిస్తుందని తెలిపారు. 'నువ' సేకరణకు సంపూర్ణ ప్రతిబింబంలా నిలబడే కరీనా కపూర్ ఖాన్ ఈ సేకరణ ప్రారంభించినందుకు తమకు గౌరవంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జానేదా, రుక్సాన్, నైమిష్య, మలబార్ గోల్డ్ డైమండ్స్ షోరూం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎంహెచ్ స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డు-2024

ఎంట్రీలకు ఆహ్వానం

ప్రియమైన మిత్రులారా!



ప్రజాశక్తి దిన పత్రిక వ్యవస్థాపక సంపాదకులు మోటూరు హనుమంతరావు స్మృత్యర్థం పాత్రికేయ రంగంలో ఉత్తమ కృషి చేసిన జర్నలిస్టులను సత్కరించేందుకు ఎంహెచ్ స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డును నెలకొల్పి రెండు దశాబ్దాలు దాటింది. కోవిడ్ కాలం మినహా ప్రతి యేటా క్రమం తప్పకుండా ఈ పురస్కారాన్ని ప్రజాశక్తి సాహితీ సంస్థ అందజేస్తూ వస్తున్నది. 2024 సంవత్సరానికి ఉత్తమ జర్నలిస్టు అవార్డు కోసం ఎంట్రీలను ఆహ్వానిస్తున్నది. సీనియర్ పాత్రికేయులు తెలకపల్లి రవి అధ్యక్షతన నాగార్జున యూనివర్సిటీ జర్నలిజం విభాగం అధిపతి ప్రొఫెసర్ జి అనిత, సీనియర్ జర్నలిస్టు నల్లి ధర్మారావుతో కూడిన త్రిసభ్య కమిటీ ఈ ఏడాది అవార్డు కోసం ఏదేని అంశంపై మానవాసక్తికర వార్తా కథనాలను ఎంట్రీలుగా ఆహ్వానించాలని నిర్ణయించింది. 2023 మే 1నుంచి 2024 జూన్ 18వ తేదీ వరకు తెలుగు దిన పత్రికల్లో ప్రచురితమైన మానవాసక్తికర కథనాలను మాత్రమే పంపాలి. ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన జర్నలిస్టులు ఎంట్రీలు పంపవచ్చు. ఎంట్రీతోపాటు ఇది నా సొంత రచన, ఎవరినీ అనుకరించినది కాదు అని స్వీయ ధ్రువీకరణ పత్రం జతచేసి పంపాలి. ఒక వ్యక్తి రెండు కథనాలకు మించి పంపకూడదు. తమ దృష్టికి వచ్చిన ఇతరుల కథనాలను ఎవరైనా సూచించవచ్చు కూడా. ప్రజాశక్తి సంస్థ జర్నలిస్టులు ఈ విభాగంలో పంపనవసరం లేదు. ఎంట్రీలు 2024 జులై 18 నాటికల్లా మాకు అందేట్లు చూడాలి. కవర్‌పై 'ఎం హెచ్ స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డు-2024 కోసం' అని స్పష్టంగా పేర్కొనాలి. ఇ-మెయిల్ ద్వారా కూడా పంపవచ్చు. అవార్డు విజేతకు 2024 ఆగస్టులో జరిగే ఎంహెచ్ స్మారకోపన్యాస సభలో జ్ఞాపిక, రూ.10 వేలు నగదు ఇచ్చి సముచిత రీతిలో సత్కరించడం జరుగుతుంది.

ఎంట్రీలు పంపాల్సిన చిరునామా

ప్రజాశక్తి సాహితీ సంస్థ,
ప్రజాశక్తి భవనం, అమరారెడ్డి కాలనీ,
తాడేపల్లి, గుంటూరు జిల్లా,
పిన్‌కోడ్-522501, ఇ మెయిల్
అడ్రస్: psmhaward@gmail.com

కార్యదర్శి

(ఎంవిఎస్ శర్మ)
ప్రజాశక్తి సాహితీ సంస్థ

ఆహ్వానము

ప్రజాశక్తి

డాక్టర్స్ డే సందర్భంగా

ఉచిత మెగా వైద్య శిబిరం

మరియు

వైద్య రంగ ప్రత్యేక సంచిక ఆవిష్కరణ సభ

వేదిక : వాసవి కళ్యాణ మండపం, కృష్ణలంక, విజయవాడ.

తేది : 1-7-2024 సోమవారం ఉదయం 9 గంటలకు

సభాధ్యక్షులు : శ్రీ జి.శివరామకృష్ణ గారు, జనరల్ మేనేజర్, ప్రజాశక్తి

ముఖ్య అతిథులు :

డా॥ పి.రత్నావళి గారు, ప్రజారోగ్య విభాగఅధికారిణి, వి.ఎం.సి.,

శ్రీ డాక్టర్ జి.సమరం గారు, I.M.A. పూర్వ జాతీయ అధ్యక్షులు, ప్రముఖ వైద్యులు

కా॥ బి.తులసీదాస్ గారు, ఎడిటర్, ప్రజాశక్తి

శ్రీ వై. అచ్యుతరావు గారు, చీఫ్ జనరల్ మేనేజర్, ప్రజాశక్తి.

శ్రీ డాక్టర్ మాకినేని కిరణ్ గారు, ప్రముఖ వాస్క్యులర్ సర్జన్.

కా॥ దోనేపూడి కాశీనాథ్ గారు, సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు

శ్రీ జి.రామమోహనరావు గారు, అదనపు ప్రధాన కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ

శ్రీ ఎం.బి.నాథన్ గారు, కన్వీనర్, ఉమ్మడి కృష్ణాజిల్లా ప్రజాశక్తి.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.